


సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 13 ఏప్రిల్ 2025 పేజీలు 15


## నల్లచెరువు రైతులను...

# భయభ్రాంతులకు గురిచేస్తున్న హైడ్రా

- హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి నోటీసులు ఇవ్వకుండా భూమి స్వాధీనానికి హైడ్రాయత్నం
- కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా సెలవు రోజుల్లో స్వాధీనానికి యత్నిస్తున్నారని రైతుల మండిపాటు
- సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం నడుచుకుంటే భూమి ఇచ్చేందుకు సిద్ధమంటున్న రైతులు
- నష్టపరిహారం ఏ రూపంలో ఇస్తారో తేల్చాలనీ డిమాండ్
- నల్లచెరువు ఎఫ్టీఎల్ భూమిని పోలీసులతో కలిసి పరిశీలించి వెళ్లిన హైడ్రా అధికారులు... రైతుల్లో గుబులు
- లేక్ ప్రొటెక్షన్ పేరిట పట్టా భూముల్ని నష్టపరిహారం ఇవ్వకుండా స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్న హైడ్రా





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నల్లచెరువు సమీపంలోని భూమిపై ఏళ్ల తరబడి వారసత్వ హక్కులు కలిగి ఉన్న రైతుల్లో హైడ్రా అధికారులు గుబులు రేపుతున్నారు. కూకట్ పల్లి గ్రామ సర్వేనెంబర్ 27 నుంచి 80 వరకు ఉన్న పట్టా భూములు ఉన్నాయి. 7.38 ఎకరాల ప్రభుత్వ భూమిలో నల్లచెరువు వాటర్ బాడీ ఉండగా చుట్టుపక్కల భూమి మొత్తం యాజమాన్యం హక్కులు కలిగిన పట్టా భూములని రెవిన్యూ రికార్డులు చెబుతున్నాయి. ప్రభుత్వ భూమిలో విస్తరించి ఉన్న చెరువు పూడిక తీయడానికి

మిగతా 2లో

# సీఎం చేతిలో కీలుబొమ్మలు

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సీఎం చేతిలో కీలుబొమ్మగా మారారని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం నగరం లోని బిఆర్ఎస్ భవన్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కె పి. వివే కాన ంద్ మాట్లాడుతూ కంచె గచ్చి బౌలి భూమిలో ప్రభుత్వ కుంభకోణాన్ని బట్టబయలు చేస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చూపిన ఆధారాలపై కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ఎండగట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంచె గచ్చిబౌలి భూముల విషయంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు కనీస అవగాహన లేదనేది వారి మాటలను బట్టే అర్థం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి అనాలోచిత నిర్ణయాలతో ప్రభుత్వం బదనామవుతున్న పిసిసి అధ్యక్షులుగా ఉన్న మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ నిర్ణయాలను సరిదిద్దకపోగా, సీఎం రేవంత్ రెడ్డి ఆడినట్లు ఆడుతూ కీలుబొమ్మగా మారారన్నారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలపై రేవంత్ రెడ్డిని అడగాల్సిన ప్రశ్నలను మహేష్ కుమార్ గౌడ్ కేటీఆర్ ని అడగడం ఏంటని ప్రశ్నించారు. కంచ గచ్చిబౌలి విషయంలో ఎటువంటి కుంభకోణం జరగకపోతే మా ప్రభుత్వంలో ఎటువంటి కుంభకోణం జరగలేదని 400 ఎకరాల వ్యవహారంపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 400 ఎకరాల భూ కుంభకోణంపై మీకు అవగాహన ఉంటే చర్చ ఎప్పుడు పెడతారు చెబితే టిఆర్ఎస్ పార్టీ విప్ గా చర్చకు నేను వస్తాను..? మీరు సిద్ధమా...? అంటూ సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీ అబద్దాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని అన్నారు.

మిగతా 2లో

# విచ్చల విడిగా ఆరున్నర అంగుళాల బోర్ల తవ్వకాలు

- వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నా పట్టించుకోని అధికారులు
- ప్రజల నుంచి ఫిర్యాదులు వెళుతున్నా చర్యలకు వెనకాడుతున్న మల్కాజిగిరి మండల అధికారులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏలాంటి అనుమతులు లేకుండానే ఆరున్నర అంగుళాల పవర్ బోర్ల తవ్వకాలు జోరుగా కొనసాగుతున్నాయి. మండల పరిధిలో ఎక్కడా ఆరున్నర అంగుళాల బోర్ల నిర్మాణా నికి అనుమతి లేనప్పటికీ, కాలనీలలో విచ్చ లవిడిగా తవ్వకాలు కొనసాగుతున్నాయి. సమీప ఇంటి యజమానులు నుంచి మల్కా జిగిరి మండల అధికారులకు నేరుగా ఫిర్యా దులు వెళుతున్నా, సంబంధిత అధికారులు, సిబ్బంది మెతక వైఖరి కారణంగా మల్కాజి గిరిలోని పలు ప్రాంతాల్లో ఆరున్నర అంగుళా ల బోర్ల తవ్వకాలు రోజు రోజుకు పెరుగుతు న్నాయి. అయినప్పటికీ వీటి నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సిన మండల అధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడటం లేదని స్థాని కులనుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నా యి. దీంతో కొందరు దళారులు అన్ని తామే చూసుకుంటామంటూ వివిధ కాలనీల్లో దగ్గ రుండి నిబ ంధనలకు విరుద్ధంగా ఆరున్నర అంగుళాల బోర్లు వేయిస్తున్నారు.

మిగతా 2లో



# నల్లచెరువు రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్న హైడ్రా

**మొదటి పేజీ తరువాయి :**
అభివృాఎద్ధి చేయడానికి గాని రైతులకు ఎలాంటి అభ్యంతరం లేదు. చెరువు చుట్టుపక్కల ఉన్న 22 ఎకరాల పట్టా భూమి అనాదిగా పూర్తి యాజమాన్య హక్కులతో రైతులు కూరగాయలు, పాడి పంటలతో జీవనం సాగిస్తూ వస్తున్నారు. ఒకనాడు పల్లె ప్రాంతంగా ఉన్న కూకట్పల్లి పట్టణీకరణలో భాగంగా కాంక్రీట్ జంగల్ గా మారడంతో నల్ల చెరువు చుట్టూ ఉన్న పట్టా భూములలో వ్యవసాయం కనుమరుగైంది. ఇప్పటివరకు ప్రభుత్వం చెరువుకు శాస్త్రీయ పద్ధతిలో చెరువు ఎఫ్టీల్ ఎంత అనేది పూర్తిస్థాయిలో నిర్ధారించక పోగా ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ ఎఫ్ టి ఎల్ పరిధి అంటూ అధికారులు రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ వస్తున్నారు. అయినా చెరువు చుట్టుపక్కల ప్రాంతాల్లో వివిధ కాలనీలు ఏర్పడ్డాయి. నల్లచెరువు ఎఫ్ పి ఎల్ పరిధిలోని రైతులు పాడి కోసం గేదెల షెడ్లు పాకలు ఏర్పాటు చేసుకుంటూ పూల తోటలతో భూములను రైతులు కాపాడుకుంటూ వస్తున్నారు. చట్టబద్ధమైన హక్కులు కలిగి ఉన్న తమ భూములను చెరువు బ్యూటిఫికేషన్ పేరుతో 2017 లో ఒకసారి, ఎస్ టి పి ప్లాంట్ నిర్మాణం పేరుతో 2021లో వాటర్ బోర్డు, జిహెచ్ఎంసి, రెవెన్యూ అధికారులు భూమిని స్వాధీనం చేసుకునే యత్నాన్ని 2022లో బాధిత రైతులు రాష్ట్ర అత్యున్నత న్యాయవ్యవస్థను ఆశ్రయించి అడ్డుకున్నారు. అయినా ఆగకుండా అధికారులు మళ్ళీ ప్లాంట్ పనులు మొదలు పెట్టడంతో ఆధారాలతో సహా తిరిగి హైకోర్టును ఆశ్రయించారు.అప్పటి వాటర్ బోర్డు ఎండి దానికిషోర్, జిల్లా కలెక్టర్ హరీష్ తాసిల్దార్ గోవర్ధన్ కు కోర్టు ఆదేశాల ధిక్కరణ కింద హైకోర్టు నోటీసులు జారీ చేసింది. రైతులకు చెందిన పట్టా భూములను ఎట్టి పరిస్థితుల్లోనూ నోటీసులు ఇవ్వకుండా తీసుకోమని సీలింగ్ భూమి, ప్రభుత్వ భూమి అనుకొని పొరపాటున తొలగించామని, కోర్ట్ ఆదేశాల ప్రకారం నడుచుకుంటామని అధికారులు లిఖితపూర్వకమైన సమాధానం కోర్టుకు ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇది గతం.

**హైడ్రా అత్యుత్సాహం రైతుల్లో ఆందోళన ..** 2024 లో ఆవిర్భవించిన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) ఆవిర్భవించింది ఆలస్యం అన్నట్లుగా కూకట్పల్లి నల్లచెరువు పై దృాఎష్టి సారించింది. అప్పటికే ఎన్నో నిర్మాణాలు ఎఫ్ టి ఎల్ పరిధిలో వెలిశాయని ఎలాంటి నోటీసులు లేకుండా కూల్చివేతలకు దిగిన విషయం తెలిసిందే. దీనిపై సర్వత్రా ఆందోళనలు, విమర్శలు వెల్లివెత్తిన నేపథ్యంలో కూల్చివేతలను తాత్కాలికంగా హైడ్రా వాయిదా వేసింది. అయితే గత ప్రభుత్వ హయాంలోనే ఎస్టిపి ప్లాంట్, చెరువు బ్యూటిఫికేషన్ పేరుతో భూముల్లో తిష్ట వేయడానికి అధికారులు చేసిన యత్నాన్ని హైకోర్టు ద్వారా ఆడుకున్న రైతులు హైడ్ర అధికారులను కలిసి తమ వద్దనున్న ఆధారాలను సమర్పించారు. గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను , కోర్టు ఆదేశాల ధిక్కరణ పిటిషన్ కొనసాగుతున్న విషయాన్ని ఆధారాలతో సహా అందజేశారు .

ఇప్పటివరకు ఏ ప్రభుత్వం శాస్త్రీయ బద్దంగా సర్వే నిర్వహించి ఎఫ్ టి ఎల్ హద్దులు బఫర్ జోన్ నిర్ధారించలేదని హైడ్రా ఆధ్వర్యంలో త్వరితగతిన ఎఫ్టిఎల్ ,బఫర్ జోన్ హద్దులు నిర్ణయించి వెల్లడిస్తే తమ భూములను స్వచ్ఛందంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని కలిసి విన్నవించినట్లు రైతులు తెలిపారు. ఒకరి ఆధీనంలో ఉన్న భూమిని , యాజమాన్యపు హక్కులు కలిగిన స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలంటే నోటీసులు ఇవ్వడంతో పాటు సరైన సమయం ఏ విధమైన పరిహారం ఇస్తారో నోటీసుల్లో చెప్పాలన్న సుప్రీంకోర్టు గైడ్లైన్స్, నిబంధనలను పరిగణలోకి తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. దీనికి హైడ్రా కమిషనర్ కూడా సానుకూలంగా స్పందించి త్వరలోనే నోటీసులు జారీ చేయడంతో పాటు నష్టపరిహారం డబ్బు రూపంలో గానీ, టిడిఆర్ రూపంలో గానీ ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తామని తమకు హామీ ఇచ్చినట్లు బాధిత రైతులు చెప్పారు. అయితే తమకు తాజాగా లేక్ ప్రొటెక్షన్ పేరుతో తాము భూములను స్వాధీనం చేసుకుంటున్నట్లు తూతూ మంత్రంగా హెచ్చరిక లాంటి నోటీసులు జారీ చేశారే కానీ, పూర్తి యాజమాన్య హక్కులు కలిగిన పట్టా భూమికి నష్టపరిహారం ఇచ్చే విషయాన్ని స్పష్టంగా పేర్కొనకుండా హడావుడిగా ఇచ్చి జెసిపిలను ఇటాచ్లను రంగంలోకి దించడంపై బాధిత రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. శాస్త్రీయ బద్ధమైన సర్వే లేకుండా లేక్ ప్రొటెక్షన్ కొరకు ఎక్కడో ఉన్న తమ భూములను ఎలా ఇవ్వగలమని ప్రశ్నించారు.

**మూడు రోజులువరుస సెలవులు కూల్చివేతకు హైడ్రా యత్నిస్తుదని రైతుల ఆందోళన..** మూడు రోజుల వరుస సెలవుల నేపథ్యంలో శుక్రవారం పోలీసులతో సహా హైడ్రాధికారులు భూములను పరిశీలించి వెళ్లడంపై బాధిత రైతుల్లో గుబులు రేపుతుంది. గతంలో మాదిరి ఎలాంటి సమాచారం లేకుండా తెల్లవారుజామునే విరుచుకుపడి నిర్మాణాలను కూలగొట్టినట్లుగా ఎక్కడ తమ భూమిని స్వాధీనం చేసుకుంటారో అని తమకు కంటిమీద కునుకు లేకుండా పోయిందని బాధిత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో తమ అడ్వకేట్ల సమక్షంలో హైడ్రా కమిషనర్ ను కలిసిన సమయంలో చాలా సానుకూలంగా స్పందించి నోటీసులు ఇచ్చి నష్టపరిహారం సంగతి తేల్చిన తర్వాతే భూములను స్వాధీనం చేసుకుంటామని చెప్పిన అధికారులు ఇప్పుడు ఇలా అత్యుత్సాహం ప్రదర్శించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. తమ భూమి ఎఫ్టిఎల్ పరిధిలో ఉన్నట్లు నిరూపిస్తే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, లిఖితపూర్వకంగా రాసి ఇచ్చినప్పటికీ సుప్రీంకోర్టు ఆదేశాలను గైడ్ లైన్స్ ను, తాజాగా హైకోర్టు ఇచ్చిన నాట్ టు ఇంటర్ ఫియర్ ఇంజక్షన్ ఉత్తర్వులను పట్టించుకోకుండా మూడు రోజుల వరుస సెలవులను దృాఎష్టిలో పెట్టుకొని అ ప్రజాస్వామికంగా, నియంతృాఎత్వంగా స్వాధీనం చేసుకోవడానికి చేస్తున్న ప్రయత్నాన్ని విరమించుకోవాలని నల్లచెరువు బాధిత రైతులు వేడుకుంటున్నారు.

# విచ్చల విడిగా ఆరున్నర అంగుళాల బోర్ల తవ్వకాలు

**మొదటి పేజీ తరువాయి :**ఆరున్నర అంగుళాల బోర్లు వ్యవసాయ భూములకు మాత్రమే వినియోగించాలని నిబంధన ఉంది. పట్టణాలలో నివాసాలకు కేవలం నాలుగు అంగుళాల బోర్ల నిర్మాణానికి మాత్రమే అను మతి ఉంది. కానీ నిబంధనలు బేఖాతరు చేస్తూ ఇళ్ళ యజమానులు, బిల్డర్ లు మల్కాజిగిరిలో ఆరున్నర అంగుళాల బోర్ల తవ్వకాలు చేపడుతున్నారు.ఇదిలా ఉంటే మరికొందరు నాలుగు అంగుళాల బోర్ల నిర్మాణానికి అనుమతి తీసుకుని సెలవులు, పండుగ రోజులలో రాత్ర వూట బోర్లు వేసు కుంటున్నారు. తాజాగా శనివారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని జ్యోతి నగర్ లోని క్రిపాల్ సింగ్ గ్రౌండ్ లో పట్టపగలే ఆరున్నర అంగుళాల బోర్ల తవ్వకాలు చేపట్టారు. అసలే వేసవి కాలం ఆపై నిబంధనలకు విరుద్ధంగా ఆరున్నర అంగుళాల బోర్ల తవ్వ కాలు విచ్చల విడిగా చేపడుతుండటంతో సమీప ఇళ్ళ యజమానులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే విషయమై స్థానికులు, కాంగ్రెస్ సీనియర్ నేత మోహన్ రాజుకు సమాచారం అందచేయడంతో వెంటనే స్పందించి ఆయన సంఘటనా స్థలానికి చేరు కున్నారు. ఈ కాలనీలో ఆరున్నర అంగుళాల బోరు నిర్మాణానికి అనుమతి లేదు..మీరు ఎలా వేస్తున్నారు...? మీకు అనుమతి ఉందా అని బోరు బండి సిబ్బందిని మోహన్ రాజు నిలదీశారు. ఆయనప్పటికి ఇక్కడ బోరు నిర్మాణ పనులు కొనసాగిస్తుండటంతో ఆయన వెంటనే మల్కాజిగిరి మండల అధికారుల కు ఫిర్యాదు చేశారు. దీంతో కొద్ది నిమిషాల వ్యవధిలోనే గ్రౌండ్ కున్న తలువులు మూసి వేసి తాళం వేసి, 4 అంగుళాల మరో బోరు తీసుకుని వచ్చి తవ్వకాలు చేపట్టారు. మల్కాజిగిరి మండల అధికారులు నిర్లక్ష్యం వల్ల నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తున్న ఆరున్నర అంగుళాల బోర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకు వస్తుండటంతో గతంలో నిబంధనల ప్రకారం తమ ఇళ్ళలో వేసుకున్న బోర్లు ఎండి పోతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 1200 అడుగుల మేర బోర్ల తవ్వకాలు చేపడుతుండటంతో మల్కా జిగిరి మండల పరిధిలోని పలు కాలనీలలో భూగర్భ జాలాలు అడుగంటి పోతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి కొందరు మల్కాజిగిరి మండల రెవిన్యూ సిబ్బందిని మచ్చిగ చేసుకుని బిల్డర్లు, ఇళ్ళ యజమానులు తమ ఇష్టానుసారంగా ఆరు న్నర అంగుళాల బోర్ల నిర్మాణం చేపడుతు న్నారని, అనుమతులు లేనప్పటికి యధేచ్ఛ గా కొనసాగుతున్న ఇలాంటి అక్రమ బోర్ల పై మల్కాజిగిరి మండల రెవెన్యూ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సనాతన ధర్మంలో రామ భక్త హనుమాన్‌కు ప్రత్యేక స్థానం : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సనాతన ధర్మంలో రామ భక్త హనుమాన్కి ప్రత్యేక స్థానం ఉందని, హనుమంతుడిని ఆరాధిస్తే.. అన్ని కష్టాలనూ తొలగించి, కోరుకున్న కోరికలు నెరవేరుస్తాడని భక్తుల నమ్మకమని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి నిజాంపేట్ లో వెలిసినటువంటి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం, శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడియాల ఇందిరా సీనియర్ నాయకులు కొలన్ జీవన్ రెడ్డి, ఏలూరి సత్య(నాని), వరగాని వాసు, శ్రీదేవి, నవ్య, రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చేతిలో కీలుబొమ్మలు

**మొదటి పేజీ తరువాయి :** కంచ గచ్చిబౌలి విషయంలో ఎటువంటి కుంభకోణం జరగకపోతే సిబిఐ వంటి విచారణ సంస్థలను విచారణ చేపట్టమని ప్రభుత్వం లేఖలు రాయండి. అప్పుడు నీ నిజాయితీ బయటపడుతుందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను బేకాతారు చేసి సర్కార్ అరాచకం చేస్తుందని, దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. పదివేల కోట్ల నిధుల సమీకరణపై ప్రభుత్వంలోని ఒక్కొక్కరు ఒకలా మాట్లాడుతున్నారని, పిసిసి అధ్యక్షులు ఈ నిధులను రుణమాఫీ కోసం వినియోగిస్తున్నట్లు చెబుతుండగా, రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ నిర్మాణం కోసం ఈ నిధులు అనడంలో అసలు ఎవరిది నిజం, ఎవరిది అబద్ధం అనేది ప్రజలకు తెలియజేయాలన్నారు.



ఎర్రగడ్డ.. హనుమాన్ జయంతి సందర్భంగా బోరబండ చౌరస్తాలో గల ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం జరిగిన పూజా కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, నగర మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ ముఖ్య అతిథిగా పాల్గొని డివిజన్ ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని బాబా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ ఆనంద్, దష్మత్ రెడ్డి, కాసుల మహేష్ గౌడ్, వినాయక్‌నగర్ బస్తీ నేతలు ఆనంద్, దేవేందర్, రవీందర్, మహేందర్ గౌడ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిజానికి మచ్చ తెస్తే ఊరుకోం
## టీయూడబ్ల్యూజే హెచ్చరిక

కాప్రా,మేజర్ న్యూస్:మీడియా పేరుతో హల్చల్ చేస్తూ కొన్ని మూకలు పబ్బం గడుపుతున్నట్లు తమకు ఫిర్యాదులు అందుతున్నాయని, పవిత్రమైన జర్నలిజం వృాఎత్తిని అప్రతిష్టపాలు చేస్తే సహించేది లేదని, వారికి ప్రజల సమక్షంలోనే సరైన గుణపాఠం చెప్పక తప్పదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ లు హెచ్చరించారు. శుక్రవారం నాడు వారు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.చదువు సంధ్యలు లేని, సమాజం పట్ల అవగాహన లేని కొన్ని అసాంఘిక శక్తులు యూట్యూబర్లుగా అవతారమెత్తి, జర్నలిస్టులమని చెబుకుంటూ బ్లాక్ మెయిల్ దందాలకు పాల్పడుతున్నట్లు ప్రజల నుండి తమకు నిత్యం ఫిర్యాదులు అందుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగర శివార్లతో పాటు హైదరాబాద్ పాతబస్తీ, కూకట్ పల్లి, బోరబండ తదితర ప్రాంతాల్లో నకిలీ జర్నలిస్టులు ఈ దందాలకు పాల్పడుతున్నట్లు తమ దృాఎష్టికి వచ్చిందన్నారు. నేర చరిత్ర కలిగి ఉన్న వాళ్లు, జర్నలిజం వృాఎత్తితో సంబంధం లేని వాళ్లు చట్ట విరుద్ధంగా లోగోలు సృాఎష్టించుకొని ఇలాంటి దందాలకు దిగినట్లు విరాహత్ అలీ, రాంనారాయణలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి మూకలకు ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని, ఎవరినైనా బ్లాక్ మెయిల్ చేస్తే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని వారు సూచించారు.



**రహ్మత్‌నగర్..** వాయుపుత్ర జయంతి సందర్భంగా డివిజన్ పరిధిలోని ఎస్పీఆర్‌హిల్స్ ప్లేగ్రౌండ్ ఆవరణలో ఉన్న హనుమాన్ దేవాయలంలో స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. కమిటీ వారు సీఎన్.రెడ్డిని ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. తమ కష్టాలు దూరమై సుఖసంతోషాలతో ఉండటానికి ప్రజలు చేస్తున్న కృషికి అవసరమైన శక్తిని కల్పించాలని వేడుకునట్లు సీఎన్.రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు విజయ్‌కుమార్, ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బలమూ, ధైర్యమూ, పరాక్రమానికి మారుపేరు హనుమాన్ : జగదీశ్వర్ గౌడ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : బలమూ, ధైర్యమూ, పరాక్రమానికి మారుపేరు హనుమాన్ అని, హనుమన్ జన్మోత్సవ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. అంజనీపుత్రుడైన హనుమంతుడి ఆశీర్వాదంతో ప్రజలకు సకల శుభాలు కలగాలని ప్రార్థిస్తున్నానని అన్నారు. హనుమాన్ జన్మోత్సవ పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో బావు నగర్, తారానగర్, గంగారాం హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే శోభయాత్రలో భాగంగా హుడా కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని శోభాయాత్రగా వచ్చే భక్తులకు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు హనుమాన్ జన్మోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు నియోజకవర్గం పరిధిలోని అనేక హనుమాన్ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి శక్తికి విశ్వరూపం, రామభక్తికి ప్రతిరూపం ఆంజనేయుడిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులను స్వీకరించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ రామ భక్తుడైన హనుమంతుడు మహా శక్తిమంతుడని, సకల జనుల సంక్షేమం కోసం రాముడు చేసిన ధర్మయుద్ధంలో హనుమంతుడి పాత్ర ఎంతో కీలకం అని, అలాంటి హనుమ మన జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటున్నానని అన్నారు.

# శ్రీ హనుమాన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

## శోభా యాత్ర ప్రారంభించిన రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపి నగర్ లో శ్రీ హనుమాన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జి రవికుమార్ యాదవ్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని శోభయాత్ర ప్రారంభించారు. అనంతరం రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ శ్రీరాముని పట్ల హనుమంతునికి ఉన్న అచంచలమైన భక్తి మనందరికీ ఆదర్శం, భక్తి ఉంటే ఎంతటి కష్టమైనా సులువుగా దాటగలమని ఆయన జీవితం మనకు నేర్పుతుంది. ఆయన ధైర్యం, సాహసం అసామాన్యం. ఎలాంటి పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయకుండా పోరాడే తత్వాన్ని మనం ఆయన నుండి నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, సీనియర్ నాయకులు చంద్రమోహన్, కిషోర్ ముదిరాజ్, కేశవులు, పుట్ట వినయ్ గౌడ్ , రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



జీడిమెట్ల మేజర్ న్యూస్ : శ్రీరాముని పట్టాభిషేకం సందర్భంగా శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జగద్గిరిగుట్ట, వెంకటరామిరెడ్డి నగర్, గాంధీనగర్, చింతల్, అంబేద్కర్ నగర్ పలు బస్తీలలో, కాలనీలలో శనివారం శ్రీ హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. శ్రీ హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ విచ్చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి, శోభయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ శ్రీ రామ చంద్రుని, శ్రీ ఆంజనేయస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలిగించాలని వేడుకున్నారు. శ్రీ హనుమాన్ శోభాయాత్ర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు నందనం దివాకర్, యూత్ కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శోభాయమానంగా హనుమాన్ జయంతి వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాలన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. భక్తులు శనివారం తెల్లవారు జాము నుంచే ఆలయాలకు చేరుకుని ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈ సందర్భంగా నిజాంపేట్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్, ఆలయ చైర్మన్ ధనరాజ్ యాదవ్, యువ నాయకులు కోలన్ అభిషేక్ రెడ్డిలు స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ జాయింట్ సెక్రటరీ, యువ నాయకులు తలారి సాయి ముదిరాజ్, ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ వరకాల యాదగిరికి

# అల్లూరి సీతారామరాజు స్మారక పురస్కారం

## అందజేసిన పాట్నా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి



చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ పాతబస్తీకి చెందిన సీనియర్ జర్నలిస్ట్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి వరకాల యాదగిరికి అల్లూరి సీతారామరాజు స్మారక పురస్కారం అవార్డు దక్కింది. ఈ అవార్డును వరకాల యాదగిరికి పాట్నా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి అందజేశారు. పాలడుగు నాగయ్య కళా పీఠం నవభారత్ నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో శనివారం రవీంద్రభారతిలో జరిగిన శ్రీ విశ్వ వసునామ సంవత్సర ఉగాది సంబర వేడుకల్లో భాగంగా సీనియర్ జర్నలిస్ట్ వరకాల యాదగిరికి శ్రీ అల్లూరి సీతారామరాజు స్మారక పురస్కారం అవార్డును పాట్నా హైకోర్టు మాజీ పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వరకాల యాదగిరికి తెలంగాణకు చెందిన పలువురు జర్నలిస్ట్ లు రాజకీయ ప్రముఖులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత పూర్వ మేజర్ జనరల్ శ్రీనివాసరావు, పాలడుగు నాగయ్య పీఠం నవభారత నిర్మాణ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసికంగా, శారీరక దృఢంగా ఉంటారు : ప్రిన్సిపాల్ కృష్ణవేణి



కొండాపూర్,మేజర్ న్యూస్ : క్రీడలతో అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ కృా ఎష్ణవేణి అన్నారు. నేషనల్ లెవల్ లో నారాయణ స్కూల్ విద్యార్థిని మాలోత్ మెహశ్రీ,(కిక్ బాక్సింగ్ హర్డ్ స్టైల్ వెపన్) విభాగంలో మొదటి బహుమతి సాధించింది. ఈ మేరకు శనివారం పాఠశాల సిబ్బంది తో కలిసి ప్రిన్సిపాల్ కృా ఎష్ణవేణి అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్ కృాఎష్ణ వేణి మాట్లాడుతూ... క్రీడలతో మానసికంగా, శారీరక దృా ఎడంగా ఉంటారని అన్నారు. విద్యార్థులు చదువు తో పాటు క్రీడలలో మెలుకువలు నేర్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జి.ఎం గోపాల్ రెడ్డి, ఏ.జి.యమ్ హేమంబర్, ఆర్.ఐ రవిప్రసాద్, ఏ.డి అశోక్ కుమార్ పి.ఈ.టీ గోపి తదితరులు పాల్గొన్నారు.

## హనుమంతుడు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : జిల్లా గణేష్ నేత



ఆల్విన్ కాలనీ మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని హనుమాన్ జయంతి సందర్భంగా ఎన్ టి ఆర్ నగర్ యూత్ అసోసియేషన్ వాళ్ళు నెలకొల్పిన హనుమాన్ మండపాన్ని యువకుల ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ హనుమా అంటే వస్తాడో లేదో కానీ జై శ్రీరామ్ అంటే మాత్రం తప్పకుండా మన పై ఆయన ఆశీస్సులు ఉంటాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, నాగరాజు, రగు, సూరి, శ్రీనాధ్, పవన్, రమేష్, మహేష్, కిరణ్, ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరిపై ఆంజనేయుడు అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలి

## కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రజలందరిపై ఆంజనేయుడు అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో బాగ్ అమీర్ బాలాంజనేయ స్వామి ఆలయంలో లక్ష తమలపాకుల అర్చనలలో దేవాలయ కమిటీ స్థానిక భక్తులతో కలసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొన్నారు.

## భీం దీక్ష ముగింపు సభకు ప్రజలంతా తరలిరావాలి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 12): తలకొండపల్లి క్రాస్ రోడ్ లో ఆదివారం భీం దీక్ష ముగింపు సభను స్వేరోస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మాడ్గుల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి తెలిపారు. సాయంత్రం 6గంటలకు ప్రారంభమై అర్ధ రాత్రి 12గంటల వరకు నిర్వ హించే ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, పార్టీలకతీతంగా నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

IN THE COURT OF THE PRL.JUNIOR CIVIL JUDGE CUM ADDL. MM COURT MEDCHAL MALKAJGIRI DISTRICT AT LB NAGAR:
IN THE COURT OF II ADDL.JUNIOR CIVIL JUDGE CUM VI ADDL JUDICIAL MAGESTRATE AT: LB NAGAR.
O.S.NO. 75 OF 2025

Between:
1. Prema Shambha Gari W/o. Late S. Vijay kumar, Aged about 54 years, Occ: House Wife, R/o.3-13-124/3a , Chanikya puri colony, Mallapur, Medchal- Malkajgiri District, Telangana 500076. 2. Pushpanjali Sunil Bachrallu D/o.Late S. Vijay kumar, C/o Sunil Bachrallu, aged about 34 years, Occ: House wife, R/o 3-13-124/3, Chanikyapuri colony, Mallapur, Medchal-Malkajgiri District, Telangana 500076. 3. Hari Krishna Shambha Gari S/o. Late S.Vijay kumar, aged about 28 years, Occ- Business,R/o.3-13-124/3a, Chanikya puri colony,Mallapur, Medchal- Malkajgiri District, Telangana 500076. 4. Shambhagari Vamshi Krishna S/o. Late S.Vijay kumar,aged about 28 years, Occ-Job,R/o.3-13-124/3a , Chanikya puri colony, Mallapur, Medchal- Malkajgiri District, Telangana 500076. 5. Shambhagari Shiva Krishna S/o. Late S.Vijay kumar,aged about 26 years, Occ-Job,R/o.3-13-124/3a , Chanikya puri colony, Mallapur, Medchal- Malkajgiri District, Telangana 500076. ...Plaintiff's
AND
1.The Tahasildar, Kapra,
2. All Concerned. ....Defendants

Public Notice

Plaintiffs No. 1 to 5 have filed a suit seeking the declaration of legal heirs of the Late S. Vijay Kumar for the schedule property mentioned below, who passed away intestate on 14/07/2024 due to ill health. The suit was filed before the above said court at LB Nagar. Pursuant to the directions of this Hon'ble Court, this public notice is hereby issued.
The general public is informed that any person(s) having any objections or claims regarding the declaration of legal heirs should appear and file the same before the Hon'ble Court on 15/04/2025 at 10:30 a.m., either through counsel or in person. If no objections or claims are received by the specified date and time, the matter will be decided based on its merits.

DETAILS OF SUIT SCHEDULED PROPERTY

A residential Plot Vide plot no. 19/E/P, in Survey. No.95, admeasuring 150 Sq. Yards or 125.4192 Sq.Mtrs, situated at Mallapur Village & Chanikyapuri locality,Medchal-Malkajgiri .District., boundaries as follows: NORTH Railway Track. EAST: Neighbour's house. WEST: Plot No. 19/ Western Part. SOUTH: 44' wide road.

(BY ORDER OF THE COURT)
Mukesh Agarwal,
M/S. AGARWAL LEGAL SOLUTIONS
H.No. Lig-B-86 Dr.As.Rao Nagar,
ECIL 500062 Cell: 9100411204/ 9346377737

# బోరబండ హనుమాన్ ఆలయంలో నవీన్ యాదవ్ ప్రత్యేక పూజలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: హనుమాన్ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నాయకులు వి. నవీన్‌యాదవ్ శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ బస్టాప్ వద్ద నున్న హనుమాన్ ఆలయ చైర్మన్ పి. ఆనంద్‌కుమార్ ఆహ్వానం మేరకు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా నవీన్‌యాదవ్ మాట్లాడుతూ హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని, హనుమాన్ యొక్క ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా ఉండాలని, ప్రతి ఒక్కరికి ఆపదలో ఉన్నప్పుడు గుర్తుకొచ్చే దైవం హనుమాన్ అని గుర్తు చేశారు. చిన్న పిల్లలు కూడా హనుమాన్ అంటే ఎంతో ఇష్టంగా, భక్తితో కొలుస్తారని, ప్రతి క్షణం జై హనుమాన్ అనే నామ స్మరణతో ధైర్యంగా ఉంటారని అన్నారు. ఈకార్యక్రమంలో బోరబండ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి. నర్సింహ, ప్రసన్న, రాజేశ్ యాదవ్, శ్రీనివాస్, గౌస్ రాజేశ్ పటేక్, సి. కృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన వి.నవీన్‌యాదవ్‌ను ఆలయ చైర్మన్ పి. ఆనంద్‌కుమార్ శాలువా కప్పి సత్కరించారు.

# ముస్లింల హక్కులను కాల రాస్తున్న వక్ఫ్ బిల్లుపై రౌండ్ టేబుల్ సమావేశం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణ చేయడమంటే ముస్లింల హక్కుల కాలరాడమే కాదని, ఎస్ సి, ఎస్ టి, బిసి, అణగారిన వర్గాలకు రక్షణ కవచంగా ఉన్న రాజ్యంగానికి తూట్లు పొడవడమేనని పలువురు వక్తలు అగ్రహాం వ్యక్తంచేశారు. వక్ఫ్ బోర్డు సవరణ చట్టం-2024ను నిరసిస్తూ అమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో అఖిల పక్ష రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. బషీర్ బాగ్ , ప్రెస్ క్లబ్ దేశోద్ధారక భవన్ లో శనివారం ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్. దిడ్డి.సుధాకర్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి,మాజీ ఎంపి సయ్యద్ అజీజ్ పాషా, టిపిసిసి ఉపాధ్యక్షులు ఎం.ఆర్.జి. వినోద్ రెడ్డి, మాజీ ఎంపి వి.హనుమంతరావు, సిపిఐ(ఎం) నాయకులు అబ్బాస్, ఎంఐఎం నాయకులు, మాజీ ఎమ్మెల్సీ సయ్యిద్ జాఫ్రీ, టిజెఎసి నగర ఉపాధ్యక్షులు అఫ్జల్, ఆప్ నేతలు సుధారాణి, విజయ్ మల్లంగి, జావిద్ షరీఫ్, షాబాజ్, నాగరాజు,అజీమ్ బేగ్, అజ్మత్, ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సయ్యద్ అజీజ్ పాషా మాట్లాడుతూ... వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగానికీ పూర్తిగా విరుద్ధమన్నారు. ఇది భారత లౌకిక వ్యవస్థను దెబ్బతీయడమే కాకుండా మతాలు, కులాల పేరిట దేశాన్ని విభజించడమేనని ఆయన ఆగ్రహాం వ్యక్తం చేశారు. వక్ఫ్ సవరణకకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కోటి వినతులను స్వీకరించినట్లు చెప్పడం హాస్యస్పదమని, అసలైన భాగస్వాములతో కనీసం చర్చించకుండనే ఏకపక్షంగా వక్ఫ్ చట్ట సవరణను తీసుకువచ్చిందన్నారు. దీనిని సవాల్ చేస్తూ సుప్రీం కోర్డులో ఫిల్ దాఖలు చేయడం జరిగిందని, న్యాయం జరుగుతుందని పూర్తి విశ్వాసం ఉందని ఆయన పేర్కొన్నారు. ఏం.ఆర్.జి, వినోద్ మాట్లాడుతూ.. వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని కాంగ్రెస్ పూర్తిగా వ్యతిరేకిస్తోందని చెప్పారు. బిజెపి చట్ట సవరణ చేసిందని తాము గుడ్డిగా వ్యతిరేకించడం లేదని, సవరణ చట్టం ద్వారా దేశ సమగ్రతకు భంగం వాట్లిలే విధంగా ఉండడంతో దీనిని వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. వి. హనుమంతరావు మాట్లాడుతూ.. ముస్లింలకు సంబంధించిన వక్ఫ్ చట్ట సవరణ పేరుతో అందులో కేంద్ర తల దూర్చడం సరైంది కాదన్నారు. రేపు ఇతర మత సంస్థలకు సంబంధించి అంశాల్లో కూడ కల్గజేసుకునే ప్రమాదం ఉందని, దీనిని అడ్డుకోవాల్సిన అవసరముందని ఆయన పేర్కొన్నారు. అబ్బాస్ మాట్లాడుతూ.. వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని సిపిఐ(ఎం)పూర్తిగా వ్యతిరేకిస్తోందని చెప్పారు. ఈ చట్టసవరణతో వక్ఫ్ ఎవరైనా భూములు దానం చేయాలంటే మతం మారితే తప్ప సాధ్యం కాదని, అదే వక్ఫ్ మాత్రం ఇతర మతస్తులు ఉండే చట్టసవరణ చేయడం ఎంత దుర్మార్గమే ప్రజలంతా అలోచించాలని సూచించారు. జాఫ్రీ మాట్లాడుతూ.. కేంద్ర తీసుకువచ్చిన వక్ఫ్ చట్టం ద్వారా పట్టణ ప్రాంతాల్లో విలువైన భూములను కొట్టేసేందుకు కుట్రలు జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బిజెపి రహిత రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వక్ఫ్ చట్టాన్ని అమలు చేయరాదని కోరారు.

# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ మేయర్ -బీజేపీ జిల్లా అధ్యక్షుడు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండిలో శనివారం నిర్వహించిన హనుమాన్‌జయంతి వేడుకలకు మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షుడు భరత్ గౌడ్ తదితరులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వీరాంజనేయులుకి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కార్తీక రెడ్డి మాట్లాడుతూ శ్రీరామ భక్తుడు హనుమాన్ ఆశాస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వహించిన శోభ యాత్రలో హనుమాన్ భక్తులతో కలిసి ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, హరి, వీరన్న, సీతాఫలమండి అధ్యక్షుడు నాగేష్, బజరంగ్‌దళ్ నాయకులు నరహరి తదితరులు పాల్గొన్నారు.



# గడ్డమీది సత్యనారాయణకు ఘనంగా జన్మదిన వేడుకలు

## సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో బర్త్ డే విషెస్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) అంబర్‌పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో గడ్డమీది సత్యనారాయణ పుట్టినరోజును మిత్రులందరికీ కలిసి తన స్వగృాఎహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులందరు కలిసి శాలువాతో సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అలైబాలై తీసుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు . అనంతరం సత్యనారాయణ తన పుట్టినరోజును గుర్తుపెట్టుకుని కుటుంబ సభ్యుల మధ్య జరిపినందుకు ఆనందం వ్యక్తం చేశారు. పుట్టినరోజుకు హాజరై తనకు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి దేవరుప్పుల ఆంజనేయులు, పద్మ పాండురంగం ,దేవరుప్పుల విజయ్ కుమార్, దేవరుప్పుల బాలకృాఎష్ణ , దేవరుప్పుల కుమార్ , నామాల కృాఎష్ణ ,పూజారి సోమయ్య గౌడ్, మల్లేష్ గౌడ్, హంశారామ్ , ఆర్టీసీ రాములు మనోజ్ భాయ్, తండు అంజయ్య గౌడ్, ఎరుకల అంజయ్య గౌడ్,గంగాధర్ దేవేందర్ దయాకర్ ప్రభాకర్, అశోక్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## సాహెబ్‌నగర్‌లో శ్రీ అభయ ఆంజనేయ స్వామికి కొత్త శ్రీధర్ గౌడ్ దంపతుల ప్రత్యేక పూజలు - భక్తులకు అన్నదానం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃహనుమాన్ జయంతి సందర్భంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ చౌరస్తాలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద శ్రీ అభయ ఆంజనేయ స్వామి కమిటి ఫౌండర్ చైర్మన్ కొత్త శ్రీధర్‌గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్త రవీందర్‌గౌడ్, మహేష్‌గౌడ్, దాస్ గౌడ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## హనుమంతుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి

### బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃహనుమాన్ జయంతిని పురస్కరించుకొని సాహెబ్‌నగర్‌లోని శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి వారి కరుణా కటాక్షాలతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఈ సందర్బంగా ఆమె ఆశాబావం వ్యక్తం చేశారు.

## మూడురోజుల పాటు సంపూర్ణ శతావధానం!



రవీంద్రభారతి, మేజర్‌న్యూస్ ః అవధాని డాక్టర్ మారేపల్లి వెంకటరమణ పట్వర్ధన్ చే మూడు రోజులపాటు జరగే సంపూర్ణ శతావధానం శనివారం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రారంభమైంది. ప్రజా-పద్యం, అవధాన విద్యా వికాస పరిషత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఆముదాల మురళి సంచాలకులుగా వ్యవహరించారు. పెరంబూదూరు శ్రీరంగాచార్య, కసిరెడ్డి నారాయణరెడ్డి,కోడూరు ఈశ్వర వరప్రసాద్‌రెడ్డి, వీసీ ఆచార్య వెలుదండ నిత్యానందరావు, వనం జ్వాలా నరసింహారావు,జీఎం రామశర్మ శతావధాని, డా.రేవూరి అనంతపద్మానాభరావులు ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్నారు. నారుమంచి వెంకట అనంతకృష్ణ, మరుమాముల దత్తాత్రేయ శర్మలు ఈ వేడుకను సమన్వయం చేసారు.

## సీనియర్ పాత్రికేయులు నాగరాజు అనారోగ్యంతో మృతి



కూకట్ పల్లి మేజర్ న్యూస్: వివిధ పత్రికలలో పలు టీవీ ఛానల్ లలో పాత్రికేయునిగా పని చేసిన సీనియర్ జర్నలిస్టు నాగరాజు అనారోగ్యంతో మృాఎతి చెందారు. కూకట్ పల్లి ప్రాంతానికి చెందిన నాగరాజు గత 40 సంవత్సరాలుగా జర్నలిజం వృాఎత్తిలో కొనసాగుతూ పలు మీడియా సంస్థల్లో పనిచేశారు. గత నెల రోజుల క్రితం లివర్ కు సంబంధించిన వ్యాధితో కూకట్ పల్లిలోని రాందేవ్ ఆసుపత్రిలో చికిత్స కోసం నాగరాజు చేరడం జరిగింది. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన నాగరాజు నెల రోజులపాటు చికిత్స పొందుతూ చివరకు శనివారం తుది శ్వాస విడిచారు. ఆయన మృాఎతి పట్ల కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృాఎష్ణారావు, ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్ రావు , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, తదితరులు తీవ్ర త్రిగ్ర్భాంతిని తెలియజేశారు.

## రాముడు ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న భాగ్యశాలి హనుమంతుడు : పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హనుమాన్ జయంతి పర్వదినంను పురస్కరించుకుని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని బాగ్ అమీర్ లో శ్రీ బాలాంజనేయ స్వామి ,శ్రీ సాయి బాబా దేవాలయంలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికి హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని అన్నారు.ఎక్కడ శ్రీరాముడు కొలువై ఉంటాడో, ఎక్కడ శ్రీరామ నామం వినిపిస్తుందో.. అక్కడ హనుమంతుడు ఉంటాడు అని అన్నారు. ఆయనను మించిన భక్తుడు లేడంటూ శ్రీ రామచందడు ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న భాగ్యశాలి హనుమంతుడు అని చైర్మన్ గాంధీ పేర్కొన్నారు. హనుమంతుడులేని రామాయణాన్ని అస్సలు ఊహించలేం అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయినేనీ చంద్రకాంత్ రావు, ఏకాంత్ గౌడ్ ,విధ్యకల్పన గౌడ్, అల్లం మహేష్, పరమేష్ ,నరేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు






కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి హనుమాన్ దేవాలయములో హనుమాన్ జయంతి సందర్భముగా కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సత్యనారాయణ , మాజీ కార్పొరేటర్ లు బాబురావు, తూము శ్రావణ్ కుమార్, మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.దిల్ కుష్ నగర్ లో...దిల్ కుష్ నగర్ హనుమాన్ దేవాలయములో హనుమాన్ జయంతి సందర్భముగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



హనుమాన్ జయంతిని పురస్కరించుకొని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ శనివారం కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్

## మహోన్నతుడు ఆర్ కృష్ణయ్యకు మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డు ప్రదానం

### ★ ఒక లక్ష నగదు అవార్డ్ బహుకరించిన తెలంగాణ మేధావుల ఫోరం ప్రతినిధులు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :గత 50 ఎండ్లుగాన్ బీసీ/ ఎస్సీ/ఎస్టీ వర్గాల పిల్లలు చదువుకోవాలని, ఉద్యోగాలు చేసి అభివృాఎద్ధి చెందాలని ఉద్యమాలు చేస్తూ అనేక విజయాలు సాధిస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృాఎష్ణయ్యకు 'మహాత్మ జ్యోతిరావు పూలే ఎక్సెలెన్సీ అవార్డును ప్రధానం చేసినట్లు తెలంగాణ మేధావుల పోరాట రాష్ట్ర అధ్య కులు డా. రాజ్ నారాయణ ముదిరాజ్ తెలిపారు. కృాఎష్ణయ్య 40 సంవత్సరాలు పోరాడి 2000 జీవోలు తెచ్చారని, ఈరోజు బీసీలు చదువుతున్నారంటే ఆయన పోరాడి తెచ్చిన 1500 గురుకుల పాఠశాలలు కారణం అన్నారు. అందులో ఎనిమిది లక్షల మంది ఉచితంగా చదువుతున్నారని, దేశంలో ఏ రాష్ట్రంలో ఈ స్కీం లేదని బీసీ, ఎస్సీ, ఎస్టీలు ముఖ్యమంత్రులుగా ఉన్న రాష్ట్రాలలో కూడా ఈ ఉచిత స్కీములు లేవని అందులో చదివిన వారు ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారని అన్నారు. గత 50 సంవత్సరాలుగా బీసీ మరియు బలహీన వర్గాల అభివృాఎద్ధికి పీజు రియంబర్స్ మెంట్ స్క్రీము పెట్టడం వలన విద్యాపరంగా, హార్దికంగా, ఉద్యోగాలలో బీసీ వారికి రిజర్వేషన్ల కొరకు పోరాడి రాష్ట్రంలో 6 వేల ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్లో పెట్టించారని తెలిపారు.ఇంజనీరింగ్, మెడిసిన్, ఎంబీఏ, ఫార్మసి కోర్సులు. చదువుతున్న వారికి రెండు రాష్ట్రాలలో 32 లక్షల మంది విద్యార్థులు ఫ్రీగా చదువుతున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ బీసీలు చదువుకుంటేనే సమగ్ర సర్వతో ముకాభివృాఎద్ధి చెందుతారని ముందు చూపుతో గత 50 సంవత్సరాలుగా 12 వేలకు పైగా ఉద్యమాలు చేసి గిన్నిస్ రికార్డు సృాఎష్టించారని వివరించారు. చదువు అనే ఆయుధంతో సమాజంలో గుర్తింపు గౌరవం సాధించడంలో జ్యోతిరావు పూలేను నేటి విద్యార్థులు, యువకులు ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. బిసి మరియు బలహీనవర్గాల సంక్షేమాభివృద్ధి కొరకు పాటుపడాలని పార్లమెంట్స్ సభ్యులు బలహీన వర్గాల విద్యాప్రదాత గొప్ప సంఘసంస్కర్త మరియు జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృాఎష్ణయ్య అన్నారు. శుక్ర వారం తెలంగాణ మేదావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో విద్యానగర్లోని బీసీ భవన్లో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని పురస్కరిం చుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు. దేశ సామాజిక విప్లవోద్యమ పితామహుడు జ్యోతిరావు పూలే అని అన్నారు.ఉస్మానియా యూనివర్సిటీ జియోగ్రఫీ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మొహమ్మద్ అత్తర్ అలీ మాట్లాడుతూ... కృాఎష్ణన్న పోరాడి లక్షలాది ఉద్యోగాలు భర్తీ చేయించారని, గ్రూప్ వన్, గ్రూప్ టు, గ్రూప్ శ్రీ ఉద్యోగాలు, టీచర్ల ఉద్యోగాలు సగం మంది కృాఎష్ణయ్య పోరాటాలవలని వచ్చిన వాడినని చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ.. గత 50 సంవత్సరాలుగా బీసీ సంక్షేమాభివృాఎద్ధి, విద్యకై నిర్వరావంగా ఉద్యమాలు పోరాటాలు చేస్తున్నందుకు రాష్ట్రం.. నుంచి ఒక్కరికి జ్యోతిరావు పూలే ఎక్సలెన్సీ అవార్డు 2025, ఒక లక్ష వెయ్యి నూట పదహారు నగదు రూపాయలు ఆర్ కృాఎష్ణకు అందజేశాడు. ఈ సందర్భంగా తెలంగాణ మేధాలో తో పాటు తెలంగాణ విద్యుత్ బిసి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీముత్యం వెంకన్న గౌడ్ తో పాటు జి వేణుగోపాల్, ఆరెకటిక కార్వాన్ సంఘం నాయకుడు బి సూర్య,కె. జానకిరామ్, ప్రముఖ తెలుగు సాహిత్యకారుని విద్యావేత్త డాక్టర్ శోభారాణి, జాతీయ యోగ గురువు .రామ రామకృాఎష్ణ శాస్త్రి, బీసీ యువజన విద్యార్థి మహిళ ఉద్యోగ సంఘాల నాయకులు ఆర్ కృాఎష్ణయ్యకు శాలువా, పూల పూలమాల జ్ఞాపకతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కూలింగ్ వాటర్ ఫ్రిడ్జ్ ఏర్పాటు





కాప్రా: మేజర్ న్యూస్ :కాప్రా సర్కిల్ పరిధిలోని ఎఎస్ రావు నగర్ డివిజన్ బిజెఆర్ నగర్ కాలనీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్ తల్లిగారి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన వాటర్ కూలింగ్ ఫ్రిడ్జ ను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి ఆరోగ్య కేంద్రంలో వాటర్ కూలింగ్ ఫ్రిడ్జ్ ను ఏర్పాటుతో రోగులకు, ఆస్పత్రి సిబ్బందికి వేసవిలో దాహార్తిని తీర్చేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.అనంతరం వాటర్ కూలింగ్ ఫ్రిడ్జ్ ను ఏర్పాటు చేసినందుకు కేశెట్టి ప్రసాద్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేందర్, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, నాయకులు అజీజ్, శ్రీకాంత్ రెడ్డి, పెద్ది నాగరాజు, పెద్ది శ్రీను, తాడూరి అనిల్ కుమార్, భద్రగామ నరసింహ, మామిడి శ్రీనివాస్, పూర్ణ యాదవ్, మల్లారెడ్డి,శ్రీహరి, సత్యనారాయణ, తాడూరి ఉష రాణి,భవాని, సునీత, సంధ్య, మాదవి, మీనా, రాణి,ఆసుపత్ర సిబ్బంది, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు

## లస్టర్ లెగసీ సిరీస్‌ని ఆవిష్కరించిన కీర్తిలాల్స్



హైదరాబాద్,మేజర్ న్యూస్: భారతీయ ప్రసిద్ధ జ్యువెలరీ బ్రాండ్ అయిన కీర్తిలాల్స్, ప్రకృాఎతిసిద్ధ వజ్రాభరణాల కళాత్మకతని వేడుకచేసుకునేలా వుండే డిజైన్లతో విశిష్టమైన ఆరు ప్రత్యేక సేకరణలని ప్రదర్శించే గొప్ప సిరీస్ ని 'లస్టర్ లెగసీ బై కీర్తిలాల్స్' గా ప్రవేశపెడుతున్నట్టు ప్రకటించింది. హైదరాబాద్ లో తన 25 సంవత్సరాల ఉజ్వలమైన ఉనికికి గుర్తుగా కీర్తిలాల్స్ సోమాజీగూడ షోరూంలో ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఘనంగా ఆవిష్కరించింది. ఈ సందర్భంగా కీర్తిలాల్స్ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ మాట్లాడుతూ

ఈ మైలురాయికి గుర్తుగా, వజ్రాభరణాలపై కేరట్ కు రూ. 20,000 వరకూ ప్రత్యేకమైన తగ్గింపు ను కీర్తిలాల్స్ అందిస్తుందన్నారు.

ఈ లస్టర్ లెగసీ సిరీస్ లో ఆరు అద్భుతమైన సేకరణలు వుంటాయని, వీటిల్లో ప్రతి ఒక్కటీ దాని విలాసం, శోభ, కాలాతీత సౌందర్యాలకి ప్రత్యేకమైన కలిగి ఉన్నాయన్నారు. మొత్తంగా ఈ సేకరణలు అన్నీ, చక్కటి ఆభరణాల భవిష్యత్ డిజైన్లతోకలిపి కీర్తిలాల్స్ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్నాయన్నారు. వీటిల్లో 30,000లకు పైగా సహజసిద్ధమైన వజ్రాభరణాల అద్భుత కళాకౌశలాన్ని ప్రదర్శిస్తున్నామని, అసాధారణ రూపకల్పనల శ్రేణిని చూసేందుకు ఆభరణ ప్రేమికులకు ఇదొక అసమానమైన అవకాశం గా చెప్పారు.

కీర్తిలాల్స్ నుంచి అత్యాధునిక వజ్రాన్ని కనిపెట్టి యంత్రాన్ని ప్రవేశపెట్టామన్నారు. ఈ అత్యాధునిక సాంకేతికత కలిగిన ఈ యంత్రం, వజ్రాల కొనుగోళ్ళలో పూర్తి పారదర్శకతని, ప్రామాణికతని హామీ ఇస్తుందని, తన ఖాతాదారులకి అత్యధిక నాణ్యత కలిగిన సహజసిద్ధ వజ్రాలని మాత్రమే అందించాలన్న కీర్తిలాల్స్ నిబద్ధతని ఇది బలోపేతం చేస్తోందన్నారు. కీర్తిలాల్స్ నిబద్ధతని ప్రతిఫలిస్తూ లస్టర్ లెగసీ ని సమర్పిస్తున్నందుకు సాంప్రదాయాన్ని గౌరవిస్తూనే ఆవిష్కరణలని అందిపుచ్చుకుంటూ సాగిన మా యాత్ర సారాన్ని ఈ సిరీస్ ప్రతిఫలిస్తోందని చెప్పారు.

# గీతంలో బీటెక్‌తో పాటు మైనర్ డిగ్రీ

**● 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఆరంభం ● వెల్లడించిన డీన్- డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరం నుంచి కోర్ బి.టెక్ తో పాటు మైనర్ డిగ్రీలను ప్రారంభించనున్నట్టు గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ రామశాస్త్రి వేదాల వెల్లడించారు. తొలి ఏడాది బి.టెక్ విద్యార్థులతో శనివారం ఆయన ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శాస్త్రి మాట్లాడుతూ, తాము చేస్తున్న ఈ ప్రయత్నం విద్యార్థులను బహుళ విభాగ నైపుణ్యం తో పాటు మెరుగైన కెరీర్ అవకాశాలను పొందడానికి వీలుకల్పిస్తుందన్నారు. సాంకేతిక విద్య పరివర్తన శక్తిని నమ్ముతూ, ఈ చొరవ ద్వారా ఆవిష్కరణలను నడిపించడం, ప్రపంచ సవాళ్లను పరిష్కరించడం, సృజనాత్మకతను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఆయన చెప్పారు. ఈ మైనర్ డిగ్రీలు కోర్ ఇంజనీరింగ్ విభాగాలను పూర్తి చేయడానికి, విద్యార్థులకు వారి విద్యా, వృత్తిపరమైన పరిధులను విస్తృతం చేసే అదనపు నైపుణ్యాలను అందించడానికి రూపొందించినట్టు ప్రొఫెసర్ శాస్త్రి స్పష్టీకరించారు. మైనర్ డిగ్రీలను ఎంచుకునే విద్యార్థులు ప్రామాణిక 160-క్రెడిట్ పాఠ్యాంశాల పైన అదనంగా 20 క్రెడిట్లను పూర్తి చేయాలని డీన్ నొక్కి చెప్పారు. మైనర్ డిగ్రీలను ఎంచుకున్న వారు మూడు ఏడు సెమిస్టర్ల మధ్య ఐదు అదనపు సబ్జెక్టులను (ఒక్కొక్కటి నాలుగు క్రెడిట్లు) అభ్యసించాలని, విద్యార్థులు రోజుకు ఒక గంట అదనంగా కేటాయించాల్సి ఉంటుందన్నారు. మేజర్, మైనర్ డిగ్రీ రెండింటిలోనూ పట్టభద్రులైన విద్యార్థులు ఉన్నత విద్య అడ్మిషన్లు, క్యాంపస్ రికట్ మెంట్లలో ప్రత్యేక ఆధిక్యాన్ని కలిగి ఉంటారని ప్రొఫెసర్ శాస్త్రి స్పష్టీకరించారు. మైనర్ డిగ్రీ ఎనిమిది ప్రత్యేక విభాగాలలో అందుబాటులో ఉంటుందని, అవి ఏరోస్పేస్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, రోబోటిక్స్ అండ్ ఏఐ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ), ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ), ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటర్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ). ప్రతి విభాగం క్రాస్-డిసిప్లినరీ జ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రాథమిక కోర్సులను అందిస్తుందని చెప్పారు. మైనర్ డిగ్రీని అభ్యసించడం విద్యార్థి సీజీపీఏ లేదా విద్యా స్థితిని ప్రభావితం చేయదని ఓ ప్రశ్నకు డాక్టర్ శాస్త్రి బదులిచ్చారు. ఎందుకంటే, ఇది బహుముఖ ప్రజ్ఞ, కెరీర్ సంసిద్ధతను పెంపొందించే లక్ష్యంతో రూపొందించిన ఒక ఐచ్ఛిక (ఆప్షనల్) కార్యక్రమని ఆయన స్పష్టీకరించారు. తొలుత, బీటెక్ తొలి ఏడాది సమన్వయకర్త ప్రొఫెసర్ పి.త్రినాథరావు డీన్ అండ్ డైరెక్టర్ ప్రొఫెసర్ శాస్త్రిని స్వాగతించడంతో ఈ అవగాహనా కార్యక్రమం ఆరంభమైంది. అక్రిడిటేషన్, ఐక్యూఏఎస్ డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.మంజునాథాచారి, ఇతర అధ్యాపకులు, తొలి ఏడాది బీటెక్ విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డైనమిక్ గ్లోబల్ వర్క్ ఫోర్స్ డిమాండ్లను తీర్చడానికి సిద్ధంగా ఉన్న మంచి ఇంజనీర్లుగా అభివృద్ధి చెందడానికి విద్యార్థులకు అవకాశాలను అందించడం ద్వారా గీతం విద్యానైపుణ్యం, ఆవిష్కరణలకు తన నిబద్ధతను కొనసాగిస్తోంది.

# ఆంజనేయస్వామి అనుగ్రహంతో తెలంగాణలో కాషాయ జెండా ఎగరాలి

## వి.హెచ్.పి.జాతీయ నాయకులు రాంవిలాస్‌దాస్ మహంతి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నేడు భారతదేశంతోపాటు ప్రపంచ దేశాల్లోను జై శ్రీరామ్ నినాదాలతో హోరెత్తుతుందని,అందుకు శ్రీరాముడు ప్రపంచానికి గొప్ప ఆదర్శ పురుషుడు కావడమేనని,ఈ విషయాన్ని సాక్షాత్తూ శ్రీఆంజనేయస్వామి నిరూపించారని ప్రముఖ స్వామిజీ,మాజీ ఎం.పి. విశ్వహిందూ పరిషత్ జాతీయ నాయకులు రాంవిలాస్‌దాస్ మహంతి అన్నారు. శ్రీహనుమాన్ జయంతిని పురస్కరించుకుని శనివారం గౌలిగూడలోని శ్రీరామ మందిరంవద్ద బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీవీర్ హనుమాన్ విజయ్ శోభయాత్రకు ముఖ్య అతిథిగా విచ్చేసి,శోభయాత్రను ప్రారంభించి,అక్కడినుంచి బయలుదేరి,కోఠి ఆంధ్రాబ్యాంకు చౌరస్తావద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తర భారతదేశం తర్వాత హైదరాబాద్ భక్తి మార్గానికి ఎంతో పేరుగాంచిందని,ఇక్కడి హిందూవులకు భక్తి అధికంగా ఉందని,నేడు భాగ్యనగరం భారతదేశానికి ఓ దిక్సూచిగా మారుతుందన్నారు. తాను గతంలో చాలా సార్లు భాగ్యనగరంకు వచ్చానని,ప్రస్తుతం ఇక్కడ చూస్తుంటే,రోజు రోజుకు హిందూ సంఘటన బలపడుతుందని ఆయన ఆనందాన్ని వ్యక్తంచేశారు. హిందూవులు ఏదిచేసిన చట్టానికి లోపబడే పనిచేస్తారని, అయోధ్యలో రామ మందిర నిర్మాణం విషయంలోకూడ సుప్రీంకోర్టులో విజయం సాధించిన తర్వాతనే అయోధ్యలో భవ్యమైన శ్రీరామ మందిరంను నిర్మించుకున్నామన్నారు. అయోధ్యలో రామ మందిరం నిర్మించడంతో ,అప్పటి వి.హెచ్.పి. జాతీయ అధ్యక్షులు స్వర్గీయ ఆశోక్ సింఘాల్‌తోపాటు ఎంతో మంది సాధు,సంతుల సంకల్పం నేరవేరిందన్నారు. అయోధ్య ఉధ్యమంలో తాను 25సార్లు జైలు జీవితాన్ని గడిపినట్లు, ఇది తనకు ఎంతో గర్వకారణంఅని,రామ మందిర నిర్మాణం ఇంకొంచెం మిగిలి ఉందని,అదికూడ పూర్తికాడానే, ఇంకా చేయాల్సిన పనులు చాలా ఉన్నాయన్నారు. మథురలోని శ్రీకృష్ణ మందిరం, కాశీలోని విశ్వనాథ మందిరంను నిర్మించవల్సి ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ దేశం సుభిక్షంగా ఉండాలంటే రామరాజ్యం సాధించాలని,అందుకు శ్రీఆంజనేయస్వామి ఆశీస్సులు తప్పక అవసరమని,ఆంజనేయస్వామివారి ఆశీస్సులు పుష్కలంగా ఉండడంవల్లనే నేడు దేశమంతా కాషాయ జెండా రెపరెపలాడుతుందన్నారు. అసాధ్యం అనుకున్న కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకున్నామని, నేడు కాశ్మీర్‌తోపాటు అస్సాం, మణిపూర్,మేఘాలయ,త్రిపుర,ఒరిస్సా రాష్ట్రాలతో పాటు ఆనేక హిందూ వ్యతిరేక ప్రాంతాల్లోకూడా నేడు శ్రీఆంజనేయస్వామి అనుగ్రహంవల్ల తెలంగాణలోకూడా కాషాయ జెండా రెపరెపలాడాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో హిందూవుల భవిష్యత్ మారాలంటే హైదరాబాద్ పేరును భాగ్యనగర్‌గా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. హిందూ సంక్షేమంకోసం తాను 125కోట్ల సార్లు హనుమాన్ చాలీసాను పారాయణం చేశానని, ఆంజనేయస్వామి అనుగ్రహం ఉంటే కానిదిలేదని,లంకను దహనం చేసి సముద్రంలో వంతెనను నిర్మించిన బలశాలి శ్రీఆంజనేయస్వామిఅని, ఆయన అనుగ్రహంతోనే అయోధ్యంలో భవ్యమైన రామ మందిరంను నిర్మించుకున్నామన్నారు. ప్రారంభంలో రాంవిలాస్ దాస్ మహంతి గౌలిగూడలోని శ్రీరామ మందిరంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం వేలాది మంది హిందూవ కార్యకర్తలతో శోభయాత్ర ర్యాలీ ప్రారంభం అయింది. ఈ కార్యక్రమంలో ఎం.పి. ఈటెల రాజేందర్,ఏమ్మెల్సీ మల్కా కొమరయ్య,విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మినారాయణ,రాష్ట్ర నాయకులు రామారాజు, పగుడాకుల బాలస్వామి, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు,దుర్గా వాహిని రాష్ట్ర కన్వీనర్ వాణి సక్కుబాయి,కుమారస్వామి,సుభాష్ చందర్‌తోపాటు పలువురు ప్రముఖ నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని శ్రీరామ్ నినాదాలతో పరిసరాలు మారుమ్రోగాయి. ఈ సందర్భంగా ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా ఈస్ట్ జోన్ డి.సి.పి. డా. బి. బాలస్వామి పర్యవేక్షణలో సుల్తాన్‌బజార్ డివిజన్ ఏ.సి.పి.శంకర్ ఆధ్వర్యంలో ఆఫ్జల్‌గంజ్,సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు నునావత్ రవి, వి. శ్రీనివాసాచారిల సారధ్యంలో భారీ పోలీసు బందోబస్తును నిర్వహించారు. ఈ శోభయాత్రలో నగర పోలీస్ ఉన్నతాధికారులు,డివిజన్ స్థాయి పోలీసు అధికారులు,టాస్క్‌ఫోర్స్,సి.సి.ఎస్.,షీ టీమ్,అదనపు పోలీసు బలగాలు,ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్,స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్స్ విభాగాలు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు ,స్థానిక పోలీసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## 'తెలంగాణ ఆర్ట్, కల్చరల్ ఫెస్ట్' విజయవంతం!




రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ః, అనిత హరి -వీఎస్ఎల్ విశువల్ ఇంటర్నేషనల్ ఆర్ట్ గ్యాలరీ(ఆర్ట్ ద్వారా సమాజసేవ, /బంజారాహిల్స్),సహాయ ఫౌండేషన్ ,కళానిధి ఆర్ట్స్(రజనీ లిజు,యాంకర్),సంయుక్త ఆద్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ ఆర్ట్ అండ్ కల్చర ల్ ఫెస్ట్ -2024 ఘనంగా నిర్వహించారు. తాజ్‌వివన్టా బేగంపేట , సిమీవరల్డ్ బంజారాహిల్స్, తదితర వేదికలపై 7రోజుల పాటు ఈ కార్యక్రమాలను జరిగాయి. బోనాలు ఫెస్టివల్, తెలంగాణ వారసత్వ సంపదను ప్రతిబింబించే తెలంగాణ కళారూపాలు-ఒగ్గుకథ, డప్పు, జానపదం , మ్యూజికల్ ఈవెంట్స్ ఈ సందర్భంగా నిర్వహించారు. ఆర్ట్ వర్క్‌షాప్,పెయింటింగ్స్-పోటీలు, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లోప్రభుత్వపాఠశాలల విద్యార్థులు, దివ్యాంగబాలలు పాల్గొన్నారు. కల్చరల్ డ్యాన్స్ ఫెస్టివల్ , పేరిణి, లంబాడా,భరతనాట్యం, ..ప్రాంతీయ నృత్యరూపకాలను ప్రద ర్శించారు. ఫ్యాషన్ సారీస్ వాక్ నిర్వహించారు. 7రోజుల పాటు 7రకాల కార్యక్రమాలు జరిగాయి. ఫ్యాషన్ వాక్, సంప్రదాయ దుస్తులతో ఫ్యాషన్ షో నిర్వహించారు. మోడర్న్ డ్రస్ ,పోచంపల్లి గద్వాల సారీస్‌తో ఫ్యాషన్‌షోతో చేనేత హస్తకళారూపాలను ప్రోత్సహించేందుకు నిర్వాహకులు కృషిచేసారు. తెలంగాణ సంప్రదాయ విభిన్న వంటల వేడుకలను నిర్వహించారు. ఆర్ట్‌షో, ఛారిటీ ఎగ్జిబిసన్స్ నిర్వహించారు.

## మౌలాలిలో ఘనంగా హనుమాన్ జయంతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: హనుమాన్ జయంతి ఉత్సవాలు శనివారం మౌలాలిలో భక్తి శ్రద్ధలతో శాంతియిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. హనుమాన్ నగర్ లో కల్లూరి సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ చాలీసా పఠనం, భక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. భక్తులు జై హను మాన్ నినాదాలు చేశారు. ఉత్సవ నిర్వాహ కులు,భక్తులకు పెద్ద ఎత్తున తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. సామాజిక సౌహార్దం,మత సామరస్యతకు ప్రతీకగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హజరైన నాయ కులు మాట్లాడుతూ..అతి పరాక్రమవంతుడు పవనసుతుడు, భగవాన్ వీరాఆంజనేయుడి కృపతో ప్రజలు అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయ కులు గున్నాల లక్ష్మణ్ గౌడ్, గున్నాల అరుణ్ గౌడ్, మోనార్ భాగ్యానంద్ రావు, బుడంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఇబ్రహీం,మహ్మద్ ఉస్మాన్, అమీనుద్దీన్, సాధిక్, ఆదినారాయణ, షకీల్, గౌలికర్ శైలేందర్, అజయ్ గౌడ్, సిలుముల కిరణ్, గణేష్, అలీమ్, జానకీ రాం సాగర్, రాజురాందాసు, ఇరుగు బాలస్వామి, జనార్దన్, సిహెచ్ కృష్ణ, నాగరాజు,హలీం, పర్వీన్ బేగం తదితరులు పాల్గొన్నారు.



సామరస్యంః ముషీరాబాద్‌కు వచ్చిన హనుమాన్ శోభాయాత్రకు స్వాగతం పలికేందుకు ముస్లీం నేతలు కూడా సాదరంగా స్వాగతం పలకడానికి ముందుకు వచ్చారు. పోలీసు అధికారులు వీరికి అభినందనలు తెలిపారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# ఆహారోత్పత్తుల రంగంలో రూ.16వేల కోట్ల పెట్టుబడులు : దుద్దిల్ల శ్రీధర్ బాబు

▶▶ ఫుడ్ ఎఫెయిర్ 2వ ఎడిషన్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి ▶▶ జూన్ 12 నుంచి 3 రోజుల సందడి.. దేశంలోని ఆహార ఉత్పత్తిదారులు,, టాప్ చెఫ్స్ నగరానికి



హైదరాబాద్, మేజర్ న్యూస్ : బ్లిట్జ్ ఎగ్జిబిషన్ ఆధ్వర్యంలో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం, హైటెక్స్ ఎగ్జిబిషన్ సహకారంతో, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ప్రధాన భాగస్వామిగా ఫుడ్ ఎ ఫెయిర్ 2వ ఎడిషన్ నిర్వహించనున్నారు. హైదరాబాద్ లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో జూన్ 12 నుంచి 14, వరకు 3 రోజుల పాటు జరగనున్న ఈ అతిపెద్ద, ఫుడ్ ఎఫెయిర్ ( ట్రేడ్ ఫెయిర్) పోస్టర్ ను రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శనివారం నాడు ఉదయం బ్లిట్జ్ ఎగ్జిబిషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకాంత్ వునాటి, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ () డైరెక్టర్ అఖిల్, డెరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ డాక్టర్ జి. మల్సుర్, హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ సిఓఓ శ్రీకాంత్, మిల్లెట్ బ్యాంక్ విశాల రెడ్డి తదితరులతో కలసి హైటెక్స్ హాల్ లో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ ఆహార, వ్యవసాయ ప్రాసెసింగ్ రంగం వృాఎద్ధి పథంలో వేగంగా అడుగులు వేస్తోందని ఈ ఆహారోత్పత్తుల రంగంలో రూ. 15,919 కోట్ల (సుమారు రూ16,000 కోట్లు) పెట్టుబడులు ప్రస్తుతం వివిధ దశల్లో అమలులో ఉన్నాయన్నారు. అలాగే 7,150 ఎకరాల విస్తీర్ణంలో 14 ప్రత్యేక ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ లను తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందనీ, పారిశ్రామికవేత్తలకు అత్యుత్తమ సాంకేతికత, ప్రపంచ శిక్షణ, పరిజ్ఞానం, విస్తృత మార్కెట్లు పొందడంలో సహాయ సహకారాలు అందించడానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇన్నోవేషన్, ఇన్వెస్ట్మెంట్ ఇన్ క్లూజి విటీ మేళవింపుతో అభివృాఎద్ధికి ఊతమిచ్చే వాతావరణాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఆహారం వ్యవసాయప్రాసెసింగ్ రంగంలో తెలంగాణను జాతీయ అగ్రగామిగా నిలబెట్టడానికి తమ ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందని ఉద్ఘాటించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల సాధికారత కు ప్లగ్అండ్ప్లే తరహా మౌలిక సదుపాయాలు, ఆర్థిక ప్రోత్సాహకాలతో పాటు అనేక రకాలుగా చేయూతని అందిస్తోందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఫుడ్ ప్రాసెసింగ్ పారిశ్రామికవేత్తల కోసం పటిష్టమైన అనుకూల వ్యవస్థను పెంపొందించడంలో ప్రభుత్వం తిరుగులేని నిబద్ధతను కనపరుస్తోందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆహార ఉత్పత్తిదారులు, ఫుడ్ ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ రంగం, చెఫ్లతో పాటు ఈ రంగంలోని ఔత్సాహికులకు ఫుడ్ ఎఫెయిర్ ఒక ప్రీమియర్ వేదికగా సేవలందించనుందని బ్లిట్జ్ నిర్వహకులు శ్రీకాంత్ వునాటి తెలిపారు. ఒకచోట తమ ఆలోచనలు పంచుకోవడానికి, తమ తాజా ఆవిష్కరణలను ప్రదర్శించేందుకు ప్రధాన వేదికగా ఈ ట్రేడ్ ఫెయిర్ ఉపయోగపడుతుందనీ, వందలాది ఎగ్జిబిటర్లతో పాటు, ఇంటరాక్టివ్ వరా ప్ల, పరిశ్రమ నివుణుల సార ధ్యంలో ఇంటరాక్టివ్ వరా ప్ల, ప్యానెల్ చర్చలు జరుగుతాయని శ్రీకాంత్ వునాటి వివరించారు. ఆహార ప్రియులతో పాటు పరిశ్రమ నివుణులు , ఆహార రంగవు విశేషాలను అన్వేషించే ఆసక్తి ఉన్న ప్రతీ ఒక్కరికీ ఎగ్జిబిషకు ప్రవేశం ఉచితమని, మరింత సమాచారం కోసం +91 70757 71337ను సంప్రదించవచ్చని నిర్వహకులు తెలిపారు.

# విద్యతో ప్రపంచాన్ని జయించవచ్చు : గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

▶▶ ఘనంగా అశోక స్కూల్ ఆఫ్ బిజినెస్ స్నాతకోత్సవం ▶▶ విద్యార్థులకు పట్టాలు అందజేత

హైదరాబాద్, మేజర్ న్యూస్: 'విద్య'తో ప్రపంచాన్ని జయించవచ్చని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తెలిపారు. అశోక గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్లో భాగమైన అశోక స్కూల్ ఆఫ్ బిజినెస్ స్నాతకోత్సవం శనివారం చౌటుప్పల్లో ఘనంగా జరిగింది. ఈ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పీజీడీఎం విద్యార్థులకు పట్టాలు అందజేశారు. పీజీడీఎం విభాగంలో ఏ హైంధవి (2022), ఎస్ శివాని (2023), పీ హైమవతి (2024), రితికా నితిన్ కులకర్ణి (2024) పీజీడిఎం (ఏఐ డీఎస్) విభాగంలో బంగారు పతకాలతో గవర్నర్ సత్కరించారు. సర్టిఫికెట్ల అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ఈ స్నాతకోత్సవం అనేది కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాదని, అది కలల, క్రమశిక్షణ, సంకల్ప బలం తాలూకా విజయోత్సవం అన్నారు. విద్యార్థులుగా మీ కృాఎషి, గురువుల మద్దతు, కుటుంబ సభ్యుల ప్రేమ మీద నిర్మితమైన ఒక మైలురాయిని దాటుతున్నారని తెలిపారు. లీడర్ అంటే లెర్నింగ్, ఎథిక్, అడప్టాబిలిటీ, డిటర్మనేషన్, ఎంపథి, రెస్పాన్సబిలిటీ అన్నారు. సుందర్ పిచై, ఇంద్రా నూయి, నారాయణ మూర్తి తదితరులను నాయకులకు ఉదాహరణ అని చెప్పారు. విద్యార్థులకు విద్యే ఆయుధం అన్నారు. ఇంజనీరింగ్ విద్యలో నేర్చుకున్న నైపుణ్యాలు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. ప్రపంచం రోజు రోజుకు అప్డేట్ అవుతుందన్నారు. విద్యార్థులు అందుకు అనుగుణంగా అప్డేట్ కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా అశోక స్కూల్ ఆఫ్ బిజినెస్ చైర్మన్ అశోక్ నౌముల మాట్లాడుతూ ముందుగా విద్యార్థులకు అభినందనలు తెలిపారు. మన విద్యార్థులు ఉన్నత స్థానాల్లోకి వెళ్తుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. బిజినెస్ స్కూల్ పురోగతిని వివరించారు. ఇరాన్ కాన్సుల్ జనరల్ మహ్ది షరోఖీ మాట్లాడుతూ భారత – ఇరాన్ విద్యా, వ్యాపార సంబంధాలపై మాట్లాడారు. అంతర్జాతీయ అవకాశాలు



అన్వేషించాలని విద్యార్థులకు సూచించారు. డెలాయిట్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సందీప్ శర్మ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో మార్గదర్శక నిబంధనలు, ఉత్తమ ప్రవర్తన, కమ్యూనికేషన్ ప్రాముఖ్యతను వివరించారు. అశోక స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ వై లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పీజీడీఎం కోర్సు విజయాలు, ఇంటర్నేషనల్ ఇమ్మర్షన్ ప్రోగ్రాం, అనేక పరిశోధనలు, ప్లేస్మెంట్స్ వివరించారు. ప్రముఖ కంపెనీలు టెక్ మహీంద్రా, ఐబీఎం, హెచ్డీఎఫ్సీ, ఈవై, జెన్పాక్ట్ మొదలైనవి ప్లేస్మెంట్ ఇచ్చాయని తెలిపారు. గరిష్ఠ ప్యాకేజ్ ఛ రూ. 14.5 లక్షలు, సగటు రూ. 6.5 లక్షలుగా ఉందన్నారు. 97 మంది విద్యార్థులకు డిప్లొమా ప్రదానం చేయబడిందన్నారు. అందులో 45 మంది విద్యార్థినులు ఉన్నారని తెలిపారు. అనంత పేరుతో కొత్త గ్రంథాలయ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 8.3 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన క్యాంపస్ ప్రణాళికను ఆవిష్కరించారు.

# మహిళల ఆరోగ్య సంరక్షణలో అత్యాధునిక రోబోటిక్ సాంకేతికత కీలక పాత్ర వహిస్తుంది

▶▶ ఇరవై విజయవంతమైన శస్త్రచికిత్సలు నిర్వహించిన డాక్టర్ మంజుల అనగాని ▶▶ ఆధునిక రోబోటిక్ శస్త్రచికిత్సలకు కేంద్రంగా మారిన కేర్ హాస్పిటల్స్, బంజారాహిల్స్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: మహిళల ఆరోగ్య సంరక్షణలో అత్యాధునిక రోబోటిక్ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. భారతదేశానికి గర్వకారణంగా, పద్మశ్రీ అవార్డు పొందిన డాక్టర్ మంజుల అనగాని, క్లినికల్ డైరెక్టర్, రోబోటిక్ గైనకాలజిస్ట్ మరియు హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్, కేర్ వత్సల్య, ఉమెన్ అండ్ చైల్డ్ ఇన్స్టిట్యూట్, కేర్ హాస్పిటల్స్, బంజారాహిల్స్ లో హ్యూగో ఆర్ఏఎస్ సిస్టమ్ ఉపయోగించి ఇరవై విజయవంతమైన శస్త్రచికిత్సలు చేశారు. ఇది మహిళల ఆరోగ్య సంరక్షణ శస్త్రచికిత్సలో ఒక పెద్ద మార్పు. గతంలో సంప్రదాయ పద్ధతులతో జరిగే ఆపరేషన్లు ఇప్పుడు రోబోటిక్ సాంకేతికతతో ఎక్కువ ఖచ్చితత, భద్రత, మరియు తక్కువ సమస్యలతో జరుగుతున్నాయాని ఆమె తెలిపారు.

ఈ విధానం ముఖ్యంగా తీవ్రమైన ఎండోమెట్రియోసిస్, ఫైబ్రాయిడ్స్ మరియు కాన్సర్ వంటి క్లిష్ట పరిస్థితుల్లో చాలా ఉపయోగకరంగా ఉంది. హ్యూగో ఆర్ఏఎస్ సిస్టమ్ ద్వారా శస్త్రచికిత్సలు అధిక స్పష్టతతో, తక్కువ రక్త నష్టంతో మరియు రోగికి తక్కువ నొప్పి కలిగే విధంగా చేయవచ్చు.

★డాక్టర్ మంజుల అనగాని మాట్లాడుతూ, స్త్రీరోగ శస్త్రచికిత్స భవిష్యత్తు సాంకేతికత ఆధారంగా ఉంటుంది. మెడ్ట్రానిక్ కంపెనీ తయారు చేసిన హ్యూగో ఆర్ఏఎస్ సిస్టమ్ సహాయంతో సంక్లిష్ట శస్త్రచికిత్సలు సులభంగా, ఖచ్చితంగా చేయడం సాధ్యమవుతోంది. ఇది రోగులకు తక్కువ నొప్పి, వేగంగా కోలుకునే అవకాశం కల్పిస్తుంది. ఇది ఆధునిక వైద్యానికి సూచించే దిశ, అన్నారు.

★కేర్ హాస్పిటల్స్, బంజారాహిల్స్ జోన్ సీఓఓ శ్రీ బిజు నాయర్, మాట్లాడుతూ, రోబోటిక్ శస్త్రచికిత్సలను వినియోగించడం మేము తీసుకుంటున్న ఆధునిక దిశలో ఉన్న ప్రగతి. డాక్టర్ అనగాని లాంటి నివుణుల నేతృాఎత్వంలో మేము రోగ ఫలితాలను మెరుగుపరుస్తూ, శస్త్రచికిత్స రంగ భవిష్యత్తును మారుస్తున్నాం, అన్నారు.

# నియోజకవర్గ సమస్యలపై నిధులు కేటాయించాలి

ఎంపీ ఈటల రాజేందర్కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నియోజకవర్గ సమస్యలపై కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు నియోజకవర్గ కార్పొరేటర్లు తో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేంద్ర ని కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఇందులో ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న రైల్వే లైన్లు, రోడ్లుకు సంబంధించి సమస్యలు పరిష్కరించి నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని వివరించారు.. ముఖ్యంగా అల్లాపూర్లోని యూసఫ్ నగర్ స్మశాన వాటిక నుంచి గాయత్రీ నగర్ వరకు రైల్వే అండర్పాస్ లైన్ అలాగే మూసాపేట్ నుంచి రాజీవ్ గాంధీ నగర్ వరకు లింకు రోడ్డు వునరుద్ధరించి దాని నిర్మాణానికి సంబంధించి గుడ్ షెడ్ రోడ్డు రోడ్ నుంచి గ్లాస్ ఫ్యాక్టరీ వరకు రైల్వే అండర్ పాస్ నిర్మాణం చేపట్టే విధంగా చూడాలని కోరారు. ...అలాగే నియోజకవర్గంలో డ్రైనేజ్ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం.. ఇతర మౌలిక సదుపాయాల కొరకు నిధులు కేటాయించాలని కోరారు .దీనికి ఈటెల రాజేందర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు ..ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసిద్దీన్ .. మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్.. నాయకులు అంబటి శ్రీనివాస్ ,సత్యం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్ జయంతి పర్వదినం వురస్కరించుకొని కర్మన్ ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారిని జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, యస్వంత్ రాజ్, శ్రీనాథ్, శివ గౌడ్, వెంకట్, రాజు లు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారులు వారికి ఆశీర్వచనం అందించారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్



కూకట్ పల్లి నియోజకవర్గ బాలానగర్ బస్ స్టాప్ వద్ద హనుమాన్ జయంతి సందర్భంగా డివిజన్ యువమోర్చా అధ్యక్షులు టింకు గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు విచ్చేసి వీర హనుమాన్ విగ్రహానికి పూలమాలలు వేసి భక్తులకు స్వయంగా అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టింకు మిత్ర బృాఎందం వడ్డేపల్లి రాజేశ్వరరావు ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలనగర్ డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హిందీ ప్రచార సభ జాతీయ వార్షికోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జాతీయ స్థాయిలో హిందీ ప్రచార సభ హైదరాబాద్, 90వ వార్షికోత్సవాలను మే మాసంలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర ,కర్ణాటక, రాష్ట్రాల్లో పలు పోటీలు, కార్యక్రమాలు జరపనున్నారు. ఈ మేరకు హిందీ ప్రచార సభ హైదరాబాద్ 90వ వార్షికోత్సవాల కార్యక్రమాలకు సంబంధించిన గోడపత్రాలను రాష్ట్ర ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. అనంతరం హిందీ ప్రచార సభ హైదరాబాద్ అధ్యక్షుడు ప్రొఫెసర్ చంద్రదేవ్ కావ్డే , ప్రధాన కార్యదర్శి ఎస్.గైబువల్లి, పరీక్షా సంచాలకుడు ప్రొఫెసర్ సురేష్ పురి , కన్వీనర్ శ్యాఎతికాంత్ భారతి, తెలంగాణ హిందీ ప్రచార సభ కార్యదర్శి ఏకే రాజు తదితరులకు సంస్థ 90వ వార్షికోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందీ ప్రచార సభ హైదరాబాద్ కార్యాలయ కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు, రిజిస్ట్రార్ నామ్ దేవ్ వాగ్మాడే, ఉద్యోగుల సంఘం కార్యదర్శి శివలింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు . అనంతరం ఈ నెల 20 నుంచి కళాశాల, పాఠశాల విద్యార్థులకు పలు పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి ఎస్.గైబువల్లి వెల్లడించారు. ఈ నెల 20న రాష్ట్రీయ ఏక్తా కే లియే హిందీ కా మహత్ పేరిట... 21న దక్షిణ భారత్ మే హిందీ కి దశ ఔర్ దిశ పేరిట వక్ర్యాఎత్వ పోటీలు, ఈ నెల 26న హిందీ కవియోకీ రచనాయే అంశంపై క్విజ్ పోటీలు, 27న నీతి కహానీ అంశంపై కథల పోటీలు, 28న స్వయం లిఖిత కవితా వచన్ అంశంపై కవితల పోటీలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాశాల, పాఠశాలల్లో వ్యాసరచన పోటీలను నిర్వహించి జవాబు పత్రాలను ప్రత్యక్షంగా గాని పోస్టు ద్వారా గాని పంపించాలని 8639884145, 93910 52988, 98484 39522, 96030 61892 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మే మాసంలో నిర్వహించనున్న వార్షికోత్సవ సభలో బహుమతులు అందజేస్తామని తెలిపారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రాన్ని ఇస్తామని తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక మహారాష్ట్రలో ఈ పొడిలో నిర్వహిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును ఘనంగా సత్కరించారు.

# హనుమాన్ జయంతి వేడుకలకు హాజరైన మాజీ మంత్రి తలసాని

అమీర్ పేట,మేజర్ న్యూస్: వాడ వాడలా హనుమాన్ జయంతి వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు.సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని పలు ఆలయాలు,ప్రాంతాలలో నిర్వహించిన పూజలలో మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.పూజల అనంతరం నిర్వహకులు శాలువాలు,పూలమాలలతో ఆయనను సత్కరించారు.అమీర్ పేట డివిజన్ లోని తహసిల్దార్ కార్యాలయం వద్ద గల హనుమాన్ దేవాలయంను దర్శించుకొని హనుమాన్ జయంతి, నూతన విగ్రహ ప్రతిష్ట ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.అదేవిధంగా బల్కంపేటలోని హనుమాన్ వ్యాయామశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.సనత్ నగర్ డివిజన్ లోని ఉదయ్ నగర్, భగత్ సింగ్ గ్రౌండ్, జెక్ కాలనీ నల్లపోచమ్మ ఆలయాల వద్ద నిర్వహించిన హనుమాన్ జయంతి కార్యక్రమాలలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా ఈఎస్ఐ హాస్పిటల్ ఆవరణలో అభయాంజనేయ,గణపతి,నాగ శివలింగ విగ్రహ ప్రతిష్ట పూజలలో భాగస్వాములు అయ్యారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,డివిజన్ భరాసా అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి,హన్మంతరావు,నాయకులు శేఖర్,సురేష్ గౌడ్,సంతోష్ మణి కుమార్,కర్ణాకర్ రెడ్డి,పవ్రీణ్ రెడ్డి,షాబాద్ శ్రీనివాస్,శేఖర్, మధు,ఖలీల్,జమీర్,ఫాజిల్ తదితరులున్నారు.



# రైల్వే అండర్ బ్రిడ్జి వరద నీటి కాలువ నిర్మాణం పనులు పరిశీలించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద 4 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో జరుగుతున్న నాలా విస్తరణ పనులను, వరద నీటి కాల్వ నిర్మాణం పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద నీటి కాలువ నిర్మాణం పనులు తుది దశలో ఉన్నాయని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృఎద్ధి కోసం నిరంతరం కృఎషి చేస్తున్నామని, ప్రజలకు అన్ని రకాల మౌళికవసతుల కల్పనకు కృఎషి చేస్తున్నామని, మౌళికవసతులు కల్పించడంలో ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తకుండా పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,జిహెచ్ఎంసి అధికారులు ఈఈ జికెడి ప్రసాద్ , డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎల్లమయ్య, సందీప్ రెడ్డి, నరేందర్ బల్లా, అంజాద్ పాషా, హమీద్, రాహుల్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, స్వామి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆకాంక్షించారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పండితుల వేదమంత్రాల మధ్య స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఈ రోజు హనుమాన్ జయంతి సందర్భంగా గాజులరామారంలో శ్రీ భక్త ఆంజనేయ స్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు, అనుగ్రహం, స్వామి వారి చల్లని దీవెనలు నియోజవర్గ ప్రజలందరికీ ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సారా నాగేంద్ర వర్మ, యాంసాగర్, గోమారం లక్ష్మ రెడ్డి, రామకృఎష్ణ, యశ్వంత్ రెడ్డి, సుజిత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రవికిరణ్, సాయి కిరణ్ రెడ్డి, హేమంత్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : హనుమాన్ జయంతి పర్వదినం పురస్కరించుకొని హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ లో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముందుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఎక్కడ శ్రీరాముడు కొలువై ఉంటాడో, ఎక్కడ శ్రీరామ నామం వినిపిస్తుందో.. అక్కడ హనుమంతుడు ఉంటాడు. ఆయనను మించిన భక్తులు లేడంటూ శ్రీ రామచందదు ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న భాగ్యశాలి హనుమంతుడు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు అక్తర్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బోయిన మహేష్ యాదవ్, రఘునాథ్, లక్ష్మణ్ గౌడ్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ శోభాయాత్ర





హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఎంఈ రెడ్డి గార్డెన్ నుంచి మొదలైన శోభాయాత్ర నియోజకవర్గ ప్రజలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. పలు కాలనీ మహిళలు హనుమంతునికి భక్తిశ్రద్ధలతో నీరాజనాలు అందించారు. పాత మనసురాబాద్ గ్రామ హనుమాన్ మందిరం వరకు సాగిన శోభాయాత్రలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హనుమాన్ శోభాయాత్ర భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తామని తెలిపారు. శోభయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు వివిధ డివిజన్ల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి పూజకు హాజరైన మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన నిర్వహించిన హనుమాన్ జయంతి కార్యక్రమానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కాంగ్రెస్ నాయకుల తో కలిసి హజరైనారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలో ఆయన పాల్గొని భక్తులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మల్కాజి గిరి నియోజకవర్గం ఇన్ ఛార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి, బీబ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు బీకె శ్రీనివాస్, పోతుల వినోద్ యాదవ్, సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# అణగారిన వర్గాల వివక్షపై మరిన్ని అధ్యయనాలు జరగాలి : ప్రొ.కె. యస్. చలం

### అంబేద్కర్ వర్సిటీలో భారతీయ సమాజంలో విభజన : అంబేద్కర్ దృక్కోణంపై ఉపన్యాసంలో పాల్గొన్న ప్రముఖులు

### వర్సిటీలో కొనసాగుతున్న సామాజిక సాధికారత ఉత్సవాలు







హైదరాబాద్, మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి : డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న సామాజిక సాధికారత ఉత్సవాళ్ళో భాగంగా , ప్రొ.జి రామ్ రెడ్డి సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో అంబేద్కర్, భారతీయ సమాజంలో విభజన అనే అంశంపై రౌండ్ టేబుల్ సదస్సును శనివారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు, ద్రావిడ విశ్వవిద్యాలయ (ఆంధ్రప్రదేశ్ -కుప్పం) మాజీ ఉపకులపతి ప్రొ.కె. ఎస్. చలం (ఆన్లైన్లో) ముఖ్య అతిథిగా పాల్గొని రౌండ్ టేబుల్ సదస్సును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలపై జరుగుతున్న వివక్షపై మరిన్ని అధ్యాయనాలు జరగాలన్నారు. సమాజంలోని జనాభా, ఎవరు ఎంత శాతం అనే అంశంపై కుల గణన అవసరమని పేర్కొన్నారు. అంబేద్కర్ పై కొన్ని పరిశోధనలు జరిగినా తగినంత గుర్తింపు రాలేదన్నారు. దళిత, ఆదివాసీ, కొన్ని కులాల్లో వారి వారి సొంత వ్యవస్థలే ఉన్నాయని, వారి వారి మధ్య కూడా వివక్షత ఉందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో ఆయా వర్గాలపై జరుగుతున్న వివక్షతలపై అంబేద్కర్ అధ్యయనాలు చేయాలన్నారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం సామాజిక శాస్త్రాల చరిత్ర విభాగ ప్రొ. భంగ్య భూక్య ఆదివాసీ ప్రశ్న- అంబేద్కర్ అనే అంశంపై మాట్లాడుతూ జాతి వ్యవస్థ గురించి వర్ణ వ్యవస్థకు బయట ఉన్నవారే నిజమైన స్వతంత్ర భారతీయులని అంబేద్కర్ అన్నారని గుర్తు చేసారు. హిందూ ధర్మవు వర్ణ వ్యవస్థలో ఆదివాసీలకు సరైన స్థానం లేకపోవడం తో భయం భయంగా వేర్వేరు సమూహాలుగా దూరంగా ఉన్నారని చెప్పారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆర్థికశాస్త్ర విభాగ ఆచార్యులు ప్రొ. గుమ్మడి శ్రీదేవి విభజన, కార్మిక మార్కెట్ వివక్షత అనే అంశంపై మాట్లాడారు. ఆమె విభజన, కులం, లింగం, మతం ఆధారంగా సమాజాన్ని చీల్చడం, కార్మిక మార్కెట్లో తక్కువ వేతనాలు, అవకాశాల్లో తేడాలు, ఉద్యోగ భద్రత లోపం వంటి రూపాల్లో వ్యత్యాసాలు ఉన్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాల య సామాజిక మినహాయింపు, సమ్మిళిత విధానల అధ్యయన కేంద్రం విభాగాధిపతి ప్రొ. శ్రీపతి రాముడు రాజ్యాంగ, సామాజిక అంతర విభజన అనే అంశంపై మాట్లాడుతూ రాజ్యాంగం సామాజిక విభజనను చెరిపివేయడానికి ఒక సాధనం కావాలని, కానీ అది సామాజిక మార్పు లేకుండా పనిచేయదని అన్నారు. మహిళా, దళిత, మైనారిటీ అన్ని వర్గాలకు రాజ్యాంగం ద్వార సమాన అవకాశాలు కల్పించారన్నారు. కార్యక్రమంలో వక్తలుగా మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం హిందీ విభాగాధిపతి ప్రొ.జి.వి.రత్నాకర్ అంబేద్కర్ సాహిత్యం: ఖండన అనే అంశంపై ప్రసంగించారు. వోక్సన్ విశ్వవిద్యాలయ (హైదరాబాద్) స్కూల్ ఆఫ్ లిబరల్ ఆర్ట్స్ అధ్యాపకుల డా. సౌజన్య తమలపాకుల కులం, లింగం – సైద్ధాంతిక చట్రం ఖండన అనే అంశంపై ఉపన్యాసం చేశారు. రచయిత్ర, కాలమిస్ట్, ఇంటర్సెక్షనల్ ఫెమినిస్ట్ (తమిళనాడు) ప్రొ.షాలిన్ మారియా లారెన్స్ జాతి, తరగతి, లింగం డా.బి.ఆర్.అంబేద్కర్ సామాజిక న్యాయ ఉద్యమంలో ఇంటర్సెక్షనాలిటీ, మార్గదర్శకత్వం అనే అంశంపై ప్రసంగించారు. కులాంతర వివాహాలు, పోక్సో చట్టం దుర్వినియోగం తదితర అంశాలను ప్రస్తావించారు, వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ జి.ఆర్.సి.ఆర్.డి డైరెక్టర్ ప్రొ.ఇ.సుధారాణి మాట్లాడుతూ రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ భారతీయ సమాజం లోని విభజనలన్నింటినీ శక్తిగా పరీక్షించి, వాటిని పోగొట్టడానికి స్వాతంత్ర్యం, సమానత్వం, బంధుత్వం అనే సూత్రాల్ని ప్రతిపాదించారు. వారి అభిప్రాయాలు, సామాజిక చైతన్యం ప్రస్తుత సమాజంలో ఇంకా స్పూర్తిగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా.ఎల్విెకె రెడ్డి పాల్గొని మాట్లాడారు. అన్ని విభాగాల అధిపతులు, డీన్స్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఉద్యోగ సంఘాల నేతలు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తప్పిపోయిన 17 ఏళ్ళ అమ్మాయి నేహ బేగం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: ఇంట్లోనుంచి ఆకస్మాత్తుగా తప్పిపోయిన 17 ఏళ్ళ యువతి ఆచూకికోసం యువతి తల్లి హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో నేరుగా ఫిర్యాదు చేసింది. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు తప్పిపోయిన అమ్మాయికోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. తప్పిపోయిన అమ్మాయికి సంబంధి ంచిన వివరాలు ఇలా ఉన్నాయి...ఆగాపురాలోని యూసుఫెన్ దర్గా ప్రాంతానికి చెందిన నేహా బేగం (17),ముస్లీం మతానికి చెందిన ఆమె నాలుగు అడుగుల ఏత్తు,ఛామన ఛాయ,గుండ్రటి ముఖం కలిగి ఉంటుందని,నల్లా బుర్ఖా ధరించినట్లు అమ్మాయి తల్లి షమీమ్ భాను పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమె ఆచూకి తెలిసిన వారు ఫోన్ 8712660000 అనే నెంబర్‌ను సంప్రదించాలని హబీబ్‌నగర్ పోలీసులు తెలిపారు.

# ఆంజనేయ అనుగ్రహం ప్రజలు అందరిపై ఉండాలి

### కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పవనపుత్రుడు భగవాన్ ఆంజనేయుని అనుగ్రహంతో ప్రజ లు అందరూ సంతోషంగా ఉండాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని పలు కాలనీ లలో నిర్వహించిన హనుమాన్ జయంతి కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నా రు. ఆంధ్రబ్యాంక్ వద్ద, అదే విధంగా ఎల్ బి నగర్ పార్క్ లో ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజకు కార్పొరేటర్ హాజరై హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపా రు.ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలో పాల్గొ ని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నా రు. మూడుగుళ్ల వద్ద ఆటో, డిసిఎం డ్రైవర్స్, ఓల్డ్ నేరేడ్ మెట్ బొడ్రాయి యూత్ ఏర్పాటు చేసి న హనుమాన్ జయంతిలో పాల్గొని భక్తు లకు తీర్థ ప్రసాదం, మజ్జిగ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకుడు మండల రాధాకృష్ణ యాదవ్, లక్ష్మణ్, శ్రవణ్ యాదవ్, పోలీస్ రాజు, నందు యాదవ్, మురళీగౌడ్, నర్సింహా, మాధవ్, రవి, వెంకట్ యాదవ్, నాగార్జున, కిషన్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాల జంగంల కుల ధ్రువీకరణ పత్రాలను తాసిల్దారు ద్వారా ఇప్పించాలి

### ★తెలంగాణ రాష్ట్ర మాల జంగం మహేశ్వర్ల సంక్షేమ సంఘం నేతల విజ్ఞప్తి

### ★సంఘం రాష్ట్ర నూతన కమిటీ ప్రకటన

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మాల జంగం కులస్తుల కుల ధ్రువీకరణ పత్రాలను ఆర్డీఓ ద్వారా కాకుండా తహసీల్దార్ ద్వారా ఇప్పించాలని తెలంగాణ రాష్ట్ర మాల జంగం మహేశ్వర సంక్షేమ సంఘం రాష్ట్ర నూతన అధ్యక్షుడు పర్స శ్యామ్ రావు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం బషీర్ బాబు ప్రెస్ క్లబ్ లో జరిగిన రాష్ట్ర నూతన కమిటీ ప్రకటనలో భాగంగా సంఘం నేతలు మీడియాతో మాట్లాడారు. తమ జనాభా రాష్ట్రంలో 30వేలు ఉన్నప్పటికీ, గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో సంక్షేమంలో వెనుకబడ్డామని ఆవేదన చెందారు. దశాబ్దాలుగా తమకు కుల ధ్రువీకరణ పత్రాలు అందక విద్య, ఉద్యోగ ,రాజకీయ ,ప్రభుత్వ పథకాలలో అన్యాయం జరుగుతుందని చెప్పారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణనతోనే తమ జనాభా తెలిసిందని అన్నారు. ప్రభుత్వం తమ కులస్తులకు వేములవాడ ఆలయ సమీపంలో 200 గజాలు స్థలం కేటాయించాలని కోరారు. వృద్ధులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులను కలిసి తమ డిమాండ్లపై వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఇటీవల వేములవాడలో మాల జంగం నూతన కమిటీని ఎన్నుకున్నట్టు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు పరస శ్యామ్ రావు, ప్రధాన కార్యదర్శి తాలూకా రాజేందర్, ఉపాధ్యక్షులు నిమ్మ సదానందం, కొండ ముచ్చెందర్, కోశాధికారి ఏల్పుల నాగరాజు, కార్యనిర్వాహక అధ్యక్షుడు పీసరి సత్యానందం, వర్కింగ్ ప్రెసిడెంట్ వేముగంటి నాగభూషణం, సహాయ కార్యదర్శి గౌడి చిరంజీవి, ప్రచార కార్యదర్శి కోదాది భూమయ్య, సాంస్కృతిక కార్యదర్శి రామిళ్ళ గురుపాదం, వివాహ పరిచయ వేదిక కన్వీనర్ గౌరీ యోగేశ్వర్ లను ఎన్నుకున్నట్లుగా తెలిపారు.



# ఓ సిటీ బావ అనే జానపద పాట విడుదల



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; సోషల్ మీడియా లో జానపద పాటలకు ఉన్న డిమాండ్ వేరు, ఈ నేపథ్యం లో వైస్ స్టూడియో శ్రీనివాస్ ఎంటర్టైన్మెంట్ నిర్మాణ సంస్థ వారు సరికొత్త ఓ సిటీ బావ అనే పేరు తో ఫిలింనగర్ లోనీ వైస్ స్టూడియో లో పాట విడుదల చేశారు.పల్లెటూరు అమ్మాయి సిటీ లో ఉన్న తన బావను మురిపించే విధం గా ప్రస్తుతం ఉన్న ట్రెండ్ ప్రకారం మాస్ బీట్లతో ఈ పాటను చిత్రీకరించారు. ఈ కార్యక్రమం కు ఓ సిటీ బావ పాటు లిరిసిస్ట్ దర్శకుడు శ్రవణ్ నల్లా, మ్యూజిక్ డైరెక్టర్ పవన్ శేషా, కోరియోగ్రాఫర్ విశాల్, నటి నటులు సంస్కృతి రోహన్, ప్రొడ్యూసర్ శ్రీనివాస్ కల్లూరి పాల్గొన్నారు.



# వసంతపురి కాలనీలో ఘనంగా హనుమాన్ జయంతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వసంతపురి కాలనీ లో హనుమాన్ జయంతిని ప్రజలు భక్తి శ్రద్ధ లతో ఘనంగా జరుపుకున్నారు. పవిత్ర పూజతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హజరైనారు. ఉత్స వ కమిటి ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసా దం పంపిణీ చేశారు. ఈ వేడుకకు కాలనీ సభ్యులే కాకుండా, సమీప కాలనీల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరైనారు.



మౌలాలి కమాన్ బస్టాండ్ వద్ద సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ జయంతి కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు ఇరుగు బాలస్వామి, రాజు రాందాసు ముదిరాజ్, జానకీరాం, సాగర్, జనార్ధన్, సిహెచ్ కృాఎష్ణ, నాగరాజు తదితరులు హజ రైనారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలో వారు పాల్గొని భక్తులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.
**–(మల్కాజిగిరి, మేజర్ న్యూస్)**



మౌలాలి డివిజన్ పరిధిలోని ఓల్డ్ సఫిల్ గూడ పెద్దమ్మ గుడి వద్ద హనుమాన్ జయం తోత్సవం శనివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గౌలీకర్ పవన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గౌలీకర్ శైలేంధర్, దినేష్ కుమార్,నాగేష్, నాగరాజు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు
**–(మల్కాజిగిరి, మేజర్ న్యూస్)**

# స్వాగతం



ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వద్ద హనుమాన్ శోభాయాత్రకు రాంనగర్‌కార్పొరేటర్ ,తన బీజేపీ కార్యక ర్తలతో ,హనుమాన్ భక్తులతో స్వాగతం పలికారు. ప్రతియేటా శోభాయాత్రను విజయవంతం చేస్తున్న యువతకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**



ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని తాళ్ళ బస్తీ లో హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజకు స్ధానిక కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ హజరైనారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు బాబు, సత్యానా రాయణ, సంపత్ రావు, కిషోర్,పోచాలు,శివ కుమార్,కృాఎష్ణ, విగ్నేష్, రామాంజనేయులు, బాబురావు తదితరులు పాల్గొన్నారు
**– (మల్కాజిగిరి, మేజర్ న్యూస్)**

## గానసభలో గణేషుడు!



చిక్కడపల్లి త్యాగరాయగానసభలో గణేషుడు రాతివిగ్రహాన్ని కళాసుబ్బారావు కళావేదిక ప్రక్కన ఏర్పాటు చేసారు. పాత ఇనుప గణేషుడు స్ధానంలో ఈ ప్రత్యేక విగ్రహాన్ని ఏర్పాటు చేసారు గానసభ నిర్వాహకులు. గానసభకు గణేషుడు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాడు: ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## హనుమాన్ జయంతిలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హనుమాన్ జయంతి సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్లోని వైఎంసీఏ చౌరస్తాలో కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో వెల్కం స్టేజ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ర్యాలీలో విచ్చేస్తున్న భక్తులకు ప్రసాదం , త్రాగునీరు ,జ్యూస్ లు అందించారు. పిల్లలతో ప్రత్యేకంగా సాంస్కృాఎతిక డాన్స్ లు , భక్తి పాటలు ఏర్పాటు చేశారు. వారి ప్రదర్శనలు ర్యాలీలో పాల్గొన్న భక్తులను అల్లరించాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జి రామన్ గౌడ్ మరియు ఇతర సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి ఉత్సవాల్లో కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: హనుమాన్ జయంతి సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గంలోని వివిధ చోట్ల హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్.

## చిలకలగూడా సాయిబాబా సమేత బాలాంజనేయ స్వామి ఆలయంలో 72 వ వార్షిక జయంతి ఉత్సవాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: చిలకలగూడా సాయిబాబా సమేత బాలాంజనేయ స్వామి ఆలయ 72 వ వార్షిక జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా శనివారం ప్రారంభం అయ్యాయి. మేళతాళాలు, బాజభజంత్రీలు, వేదపండితుల మంత్రోచ్చారణ మద్య ఆలయ ఫౌండర్ ట్రస్టీ నాలుగూరి సాయిబాబా ఆంజనేయస్వామి పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. సుప్రభాతం, గణపతిపూజ, సంధూర అలంకరణ, ధ్వజారోహణం, సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి, స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ నెల 16వ తేది వరకు ఐదు రోజుల పాటు ఆలయ వార్షిక వేడుకలను కనులపండువగా నిర్వహించనున్నట్లు సాయిబాబా తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి మొక్కులు తీర్చుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి ఆలయంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ప్రత్యేక పూజలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః హనుమాన్ జయంతిని పురస్కరించుకొని సాహెబ్‌నగర్‌లోని శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి ఆలయంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరాంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మురళీకృష్ణ, మధు, బిజెపి నాయకులు పవన్‌రెడ్డి, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 14 వ తేదీన బండలేమూర్‌లో బ్లడ్ డొనేషన్ క్యాంప్

### ఎ.సి.పి కి ఆహ్వాన పత్రిక అందజేసిన చేపూరి శంకర్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో ఈనెల 14 వతేదీన సోమవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు బండలేమూర్ గ్రామ యూత్ వారి సహకారంతో బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు సామాజిక కార్యకర్త చేపూరి శంకర్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఇబ్రాహింపట్నం ఎ.సి.పి కె.పి.వి రాజును కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.

## గుంటి జంగయ్యనగర్ కాలనీలో హనుమాన్ జయంతి ఉత్సవం

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కుట్ల నర్సింహ్మా యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃహనుమాన్ జయంతి సందర్భంగా శనివారం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గుంటి జంగయ్యనగర్ కాలనీలో హనుమాన్ జయంతి కార్యక్రమం భక్తి పూర్వకంగా నిర్వహించారు. సీనియర్ నాయకురాలు సుజాతరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వనస్థలి పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కుట్ల నర్సింహ్మా యాదవ్ హాజరై హనుమంతునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్ధానికులు పెద్ద ఎత్తున పాల్గొని హనుమంతుడిని భక్తి శ్రద్దలతో ఆరాదించారు. ఈ కార్యక్రమంలో నరేష్, కన్నా, బాలక్రిష్ణ, శ్రీను, అనిల్, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవీర్ హనుమాన్ విజయ్ యాత్ర మార్గంలో పోలీసు బందోబస్తును పర్యవేక్షించిన నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్

## తాడ్‌బన్‌లోని శ్రీఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నగర పోలీస్ కమిషనర్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః శ్రీహనుమాన్ జయంతిని పురస్కరించుకుని శనివారం గౌలిగూడలోని శ్రీరామ మందిరంనుంచి ప్రారంభం అయి తాడ్‌బన్‌లోని చారిత్రాత్మకమైన శ్రీఆంజనేయస్వామి దేవాలయంవరకు కొనసాగే శ్రీవీర్ హనుమాన్ విజయ్ శోభయాత్ర బయలుదేరే ప్రధాన మార్గంలో పోలీసు బందోబస్తును నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేకంగా నగర పోలీసు ఉన్నతాధికారులతోకల్సి బందోబస్తును పర్యవేక్షించారు. చివరగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తాడ్‌బన్‌లోని శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీవారు ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్‌ను ఘనంగా సత్కరించారు. శోభయాత్ర బయలుదేరే మార్గంను పర్యవేక్షించిన అనంతరం నగర పోలీస్ కమీషనర్ అక్కడినుంచి బంజారహిల్స్ రోడ్ నెం.12 నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఐసిసిసి భవనంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌నుంచి శ్రీవీర్ హనుమాన్ విజయ్ శోభయాత్రను ప్రత్యేకంగా వీక్షించి, సంబంధిత పోలీసు అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా నగర పోలీసుల తరపున ప్రత్యేకంగా శోభయాత్ర మార్గంలో డ్రోన్ కెమెరాలనుకూడ ఏర్పాటు చేసి,పోలీసు అధికారులు శాంతిభద్రతలను పర్యవేక్షించారు.

# 14న జరిగే గిరిజన శక్తి రాజ్యాంగ రక్షణ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఏప్రిల్ 14న బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకొని బషీర్ బాగ్ చౌరస్తా బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం నుండి ట్యాంక్ బండ్ సచివాలయం పక్కన ఉన్న 125 అడుగుల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ఎత్తున గిరిజన శక్తి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రక్షణకై భారీ ర్యాలీ నిర్వహించనున్నట్టు గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహన్ తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీ పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ..నేడు భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పేద అణగారిన, గిరిజన దళిత బహుజన వర్గాల వారికీ రిజర్వేషన్లను లేకుండా చేయాలని కుట్ర చేస్తుందని అన్నారు. గిరిజనుల భాషలను గుర్తించకుండా అవమానిస్తుందని ఎన్నో ఏళ్ల నుంచి బంజారా భాష గోర్ భోలిని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తున్న పట్టించుకోవటం లేదని ధ్వజమెత్తారు. ఈ రాజ్యాంగ రక్షణ ర్యాలీ కార్యక్రమానికి వచ్చే ప్రతి ఒక్కరు గౌరవప్రదమైన సూటు కోటు వేసుకొని,రాజ్యాంగాన్ని చేత పట్టుకొని రావాలని కోరడం జరిగిందీ. ముఖ్య అతిధి గిరిజన సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి సుమారు 12 ఏళ్ల అయినా పేదవారి అకౌంట్లో నల్లధనం తీసుకొచ్చి వేస్తానని చెప్పి బిజెపి ప్రభుత్వం మోసం చేసిందని ఆవేదన చెందారు. ప్రైవేట్ సెక్టార్లో రిజర్వేషన్ ఇవ్వకుండా మోడీ అంబానీ ,అదానీలకు వత్తాసు పలుకుతూ దేశాన్ని మొత్తం ప్రైవేట్ సెక్టార్ చేస్తున్నారని తెలియజేశారు. గిరిజన హక్కుల కోసం ఛలో ఢిల్లీ కార్యక్రమం కూడా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గిరిజన శక్తి , బీసీ ,ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు

# 'తెలంగాణ ఆర్ట్, కల్చరల్ ఫెస్ట్' విజయవంతం!

రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః , అనిత హరి -వీఎస్ఎల్ విశువల్ ఇంటర్నేషనల్ ఆర్ట్ గ్యాలరీ(ఆర్ట్ ద్వారా సమాజసేవ, /బంజారాహిల్స్),సహాయ ఫౌండేషన్ ,కళానిధి ఆర్ట్స్(రజనీ లిజు,యాంకర్),సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ ఆర్ట్ అండ్ కల్చర ల్ ఫెస్ట్ -2024 ఘనంగా నిర్వహించారు. తాజ్‌వివన్టా బేగంపేట , సిమీవరల్డ్ బంజారాహిల్స్, తదితర వేదికలపై 7రోజుల పాటు ఈ కార్యక్రమాలను జరిగాయి. బోనాలు ఫెస్టివల్, తెలంగాణ వారసత్వ సంపదను ప్రతిబింబించే తెలంగాణ కళారూపాలు-ఒగ్గుకథ, డప్పు, జానపదం , మ్యూజికల్ ఈవెంట్స్ ఈ సందర్భంగా నిర్వహించారు. ఆర్ట్ వర్క్‌షాప్, పెయింటింగ్స్-పోటీలు, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లోప్రభుత్వపాఠశాలల విద్యార్థులు, దివ్యాంగబాలలు పాల్గొన్నారు. కల్చరల్ డ్యాన్స్ ఫెస్టివల్ , పేరిణి, లంబాడా,భరతనాట్యం, ..ప్రాంతీయ నృత్యరూపకాలను ప్రద ర్శించారు. ఫ్యాషన్ సారీస్ వాక్ నిర్వహించారు. 7రోజుల పాటు 7రకాల కార్యక్రమాలు జరిగాయి. ఫ్యాషన్ వాక్, సంప్రదాయ దుస్తులతో ఫ్యాషన్ షో నిర్వహించారు. మోడర్న్ డ్రస్ ,పోచంపల్లి గద్వాల సారీస్‌తో ఫ్యాషన్‌షోతో చేనేత హస్తకళారూపాలను ప్రోత్సహించేందుకు నిర్వాహకులు కృషిచేసారు. తెలంగాణ సంప్రదాయ విభిన్న వంటల వేడుకలను నిర్వహించారు. ఆర్ట్‌షో, ఛారిటీ ఎగ్జిబిసన్స్ నిర్వహించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.



# శరత్ సిటీ మాల్‌లో తన ఫ్లాగ్‌షిప్ స్టోర్ ప్రారంభించిన లిబాస్,

## ప్రముఖ బాలీవుడ్ గాయని ఆకాశ చేతుల మీదుగా ఆవిష్కరణ

హైదరాబాద్,మేజర్ న్యూస్: భారతదేశంలోని ప్రముఖ అల్ట్రాఫాస్ట్ ఫ్యాషన్ బ్రాండ్లలో ఒకటైన లిబాస్ తన తాజా ఫ్లాగ్షిప్ స్టోర్ను హైదరాబాద్ లోని శరత్ సిటీ క్యాపిటల్ మాల్ వద్ద ప్రారంభించింది. 4,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ కొత్త స్టోర్ లిబాస్ వారి విస్తృఎత స్థాయి ఫ్యాషన్ పోర్ట్ ఫోలియోను ఒకే గొడుగు కిందకు తెస్తుంది. భారతీయ మహిళలకు ప్రీమియం షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది. లైవ్ మ్యూజికల్ కాన్సర్టు, స్టోర్ ఓపెనింగ్ కలిపి తొలిసారిగా ఒక ప్రత్యేకమైన అనుభవం కల్పించే లా లిబాస్ సర్కిల్ ను లిబాస్ ప్రారంభించింది. సీక్రెట్ కాన్సర్ట్, స్టోర్ రివీల్, ఎక్స్ క్లూజివ్ ఫ్యాషన్ డ్రాప్ కలయికగా రూపొందించిన ఈ తొలి ఎడిషన్ కు హైదరాబాద్ లో వెయ్యి మందికి పైగా హాజరయ్యారు.ఈ కార్యక్రమం బాలీవుడ్ సంగీతం శక్తిని,శక్తివంతమైన కమ్యూనిటీ వైబ్స్ ను ఏక తాటిపైకి తెచ్చింది, బాలీవుడ్ సింగింగ్ సెన్సేషన్ అకాశ డైనమిక్ ప్రదర్శన ఉద్రూతలూగించింది. ఫ్యాషన్, సంగీతం, సంస్కృఎతిని ఒక మరవురాని వేడుకగా మిళితం చేయాలనే లిబాస్ సర్కిల్ వారి మిషన్ కు ఇది టోన్ సెట్ చేసింది. హైదరాబాద్ ప్రధాన టెక్ పార్కులు, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి కార్పొరేట్ హబ్ లకు దగ్గరగా ఉండటం వల్ల ఫ్యాషన్, కంఫర్ట్ రెండింటికీ విలువ ఇచ్చే నగర, స్టైల్-స్పృఎహ బాగా ఉండే ప్రొఫెషనల్స్ లిబాస్ కస్టమర్లను చేరుకోవడానికి ఇది ఒక ప్రధాన ప్రదేశంగా చేస్తుంది. నిరంతరం చురుగ్గా ఉండేవాళ్లంతా తరచు ఈ మాల్కు వస్తుండడం తో. ఇది దక్షిణాది మార్కెట్లో లిబాస్ వారి నిరంతర వృఎద్ధికి అనువైన ప్రదేశంగా మారుతుంది. ఈ సందర్భంగా లిబాస్ వ్యవస్థాపకుడు,సీఈఓ సిద్ధాంత్ కేశ్వానీ మాట్లాడుతూ, లిబాస్కు దక్షిణ భారతదేశం ఒక కీలకమైన మార్కెట్. బాగా సామర్థ్యం ఉన్న నగరం గా హైదరాబాద్ మా దృఎష్టిలో ఎప్పటినుంచో ఉంది. కాస్మోపాలిటన్ ప్రజలు, వ్యూహాత్మక ప్రదేశాలతో కూడిన శరత్ సిటీమాల్ ఈ ప్రాంతం లో మేం ప్రవేశించడానికి సరైన వేదికగా నిలిచిందని చెప్పారు. ఈ స్టోరులో లిబాస్ వారి ఆఫర్లన్నీ సమగ్రంగా ఉంటాయి. ఫ్యాబ్రిక్, డిజైన్, ఫిట్ లో వివరాలపై ప్రత్యేక శ్రద్ధతో రోజువారీ దుస్తుల నుంచి ప్రత్యేక సందర్భాలకు తగినవాటి వరకు అన్నీ ఉంటాయి. లిబాస్ ఆఫ్లైన్ ఉనికిని పెంచుకుంటూ పోతుండటంతో, భారతీయులందరి వార్డ్ రోబ్లో ఎథ్నిక్ వేర్కు ప్రసిద్ధి చెందాలనే ఈ బ్రాండ్ దార్శనికతకు హైదరాబాద్ ఫ్లాగ్ షిప్ నిదర్శనంగా నిలుస్తుంది.

# పార్కింగ్ సమస్య



బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రం పార్కు వద్ద అభివృద్ధిపనులకోసం రోడ్డు తవ్వకాల పనులు జరుగుతున్నాయి. దీంతో ఎస్వీకే వద్ద పార్కింగ్‌కు ప్రత్యామ్నాయం చూసుకోవాల్సిన అవసరం ఏర్పడింది!-
ముషీరాబాద్,మేజర్‌న్యూస్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి : కార్పొరేటర్ ఊరపల్లి శ్రవణ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం రాత్రి బిజేపి ఓబీసీ మోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొమ్మాటి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో వినాయక్ నగర్ డివిజన్ కు చెందిన బీజేపీ నాయకులు కార్పొరేటర్ ను కలిసి పూలబొకే , శాలువాతో ఘనంగా సన్మానించి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. లక్ష్మీ నర సింహస్వామి ఆశీస్సులతో, ప్రజల మన్ననలు పొందుతూ, మీరు రాజకీయాల్లో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మోతే గౌడ్, నందుయాదవ్, వెంకటేశ్వర్లు, సతీష్ యాదవ్, రాజుయాదవ్, మురళి, మాధవ్, రవి తదితరులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
ఆదివారం
13 ఏప్రిల్ 2025

# తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలకు ఆమోదం

## రాష్ట్ర ప్రభుత్వం తమ ఉద్యోగులు ఏదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి-కొండూరు గంగాధర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆడిటోరియం హాల్‌లో తెలంగాణ నాల్గవ తరగతి కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి కేంద్ర సంఘం ప్రతినిధులతోపాటు అన్ని జిల్లాల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ మార్చి నెలలో రిటైర్ అయిన నేపథ్యంలో ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు ప్రధానంగా చర్చించడం జరిగిందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ తెలిపారు. సంఘం నియమ నిబంధనల ప్రకారం ఖాళీగానున్న సంఘం రాష్ట్ర అధ్యక్ష పదవిని 90 రోజుల్లోగా భర్తీ చేయాల్సి ఉన్నందున,ఈ పదవిని రహస్య బ్యాలెట్ పేపర్‌ద్వారా నూతనంగా రాష్ట్ర అధ్యక్ష పదవిని భర్తీ చేయాలని సమావేశంలో ప్రతినిధులందరు ఏకగ్రీవంగా తీర్మానించారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ తెలిపారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొండూరు గంగాధర్‌కు 2026 డిసెంబర్,31వ తేదివరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పదవిలో కొనసాగేందుకు తగిన వీలు ఉండడంవల్ల,ఆయన పదవి కాలం పూర్తి అయ్యేవరకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొండూరు గంగాధర్‌యే కొనసాగాలని సమావేశంలో ప్రతినిధులందరు తగిన తీర్మానం చేయడం జరిగింది. అయితే తన ఉద్యోగ పదవి విరమణ కాలం 2025డిసెంబర్,31వరకు ఉందని,సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తను సంఘం ఉద్యోగుల సమస్యలకు సంబంధించి,ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలను నిర్వహించేందుకు,సంఘం సమావేశాలను,ఇతర సమస్యలను సంఘం ప్రతినిధులతోకల్సి చర్చించేందుకు పూర్తి అధికారం ఉందని,సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులందరు తగిన తీర్మాణం చేశారని కొండూరు గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పలు తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఇటీవల జాక్ సమావేశంలో నాల్గవ తరగతి ఉద్యోగులకు సంబంధించిన సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రిగారు పిలవడం జరిగిందని,వారికి తమ ఉద్యోగులు ఏదుర్కొంటున్న పలు సమస్యలను వివరించడం జరిగిందని,నగరంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యాలయ భవన నిర్మాణంకోసం నగరంలో వెయ్యి గజాల స్థలాన్ని కేటాయించాలనికూడ వివరించడం జరిగిందని,అందుకు సి.ఎం. ఏ. రేవంత్‌రెడ్డిగారుకూడ తగిన హామీ ఇవ్వడం ఇచ్చిన విషయంగురించి కూడ సమావేశంలో తగిన తీర్మానం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన 100 మంది నాల్గవ తరగతికి చెందిన ఉద్యోగులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేటికి విధులు నిర్వహిస్తున్నారని,వారిని సత్వరమే ఆంధ్ర రాష్ట్రంనుంచి తెలంగాణ రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చొరవ తీసుకోవాలంటూకూడ తగిన తీర్మానం చేశారు. తమ ఉద్యోగులకు సంబంధించిన 5 డి.ఏ.లు రాష్ట్ర ప్రభుత్వంవద్ద పెండింగ్‌లో ఉందని, తమకు చెల్లించవల్సిన పెండింగ్‌లోనున్న ఐదు డి.ఏ.ల్లో కనీసం త్వరగా రెండు,మూడు డి.ఏ.లను చెల్లించి, నాల్గవ తరగతి ఉద్యోగులను మానవతాధృక్పథంతో స్పందించి, రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సమావేశంలో ప్రతినిధులందరు తగిన తీర్మానం చేయడం జరిగిందని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ తెలిపారు. న్యాయంగా నాల్గవ తరగతి ఉద్యోగులకు సంబంధించిన అన్ని పెండింగ్ బిల్లులను నూతన రాష్ట్ర ప్రభుత్వం తమపట్ల తగిన చొరవ తీసుకుని,పెండి ంగ్ సమస్యలన్నింటిని పరిష్కరించాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు.

# భక్తి శ్రద్ధలతో ఘనంగా శ్రీహనుమాన్ జయంతి వేడుకలు

## నగరంలోని పలు దేవాలయాల్లో భక్తులతో కిటకిటలాడిన హనుమాన్ దేవాలయాలు

## ఆలయ కమిటీ-స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హనుమాన్ జయంతిని పురస్కరించుకుని శనివారం జంట నగరంలోని పలు హనుమాన్ దేవాలయాలు,శ్రీరాముడి ఆలయాల్లో పెద్ద ఏత్తున భక్తులు తరలివచ్చి, ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అంతేగాక ఆలయ కమిటీ ఆధ్వర్యంలో, పలు స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలో పెద్ద ఏత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. నగరం అంతటా కాషాయ జెండాలు రెపరెపలాడి,జై శ్రీరాం....జై హనుమాన్ నామస్మరణతో పరిసరాలు దద్దరిల్లిపోయాయి. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లోని ఆలయ కమిటీ తరపున ప్రత్యేకంగా పురవీధులగుండా శోభయాత్రను నిర్వహించారు. ఈ శోభయాత్రలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి,స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపరశురామ్ సేవా మండల్ అధ్యక్షులు నవరతన్ ఇండోరియా తన సతీమణితోకల్సి పలు హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా బి.జె.పి. నేత బాలాజీ హివరే,కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్,మహంత్ దర్శన్ దాస్,లక్ష్మణ్‌రావు, నితిన్ నందకర్,దత్త బిరాదర్,ఆశోక్ కట్లా,వీరేంద్ర సింగ్,ప్రకాష్ ఇండోరియాలతోకల్సి పలు హనుమాన్ దేవాలయాలను సందర్శించి,ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా బహదూర్‌పురా తాడ్‌బన్‌లోని చారిత్రాత్మకమైన శ్రీ దక్షిణముఖ హనుమాన్‌జీ,శివ్‌జీ ఆలయంలోకూడ హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ సేవకుడు అమృత్‌కుమార్ జైన్,ఆలయ కమిటీ చైర్మన్ ధర్మరామ్ జైన్ ,ఆలయ పూజారి ఆధ్వర్యంలో ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులందరికి తీర్థ,ప్రసాదాలతోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# కొల్లి నాగేశ్వరరావుకు వంశీ ఉగాది పురస్కారం 2025




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: 53వ వంశీ అంతర్జాతీయ వుష్కరాల్లో భాగంగా ఎన్వి గోపాల శాస్త్రి వంశీ ఉగాది వురస్కారాన్ని రైల్వే బోర్డ్ సభ్యులు, అఖిల భారత వికలాంగుల. హక్కుల వేదిక జాతీయ అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావుకు ఆంధ్ర ప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి ప్రసాద్ చేతుల మీదుగా అందుకున్నారు. శనివారం హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో జరిగిన కార్యక్రమంలో అందుకున్నారు. గత 25 సంవత్సరాలుగా దివ్యాంగుల హక్కుల కోసం, సంక్షేమ కోసం ఎనో కార్యక్రమాలు చేపట్టిన కొల్లి నాగేశ్వరరావు సేవలను గుర్తించి ఎన్ వి గోపాల శాస్త్రి ఉగాది వురస్కారాన్ని అందజేశారు. తెలుగు యూనివర్సిటీ ఉపాధ్యక్షులు నిత్యానందరావు, దర్శకులు రేలంగి నరసింహారావు,సంస్థ అధ్యక్షులు వంశీ రామరాజు, శైలజ, సుధాదేవి తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌పై విజయవంతంగా పోరాటం

**డా. నిఖిల్ సురేష్ ఘడియల్పతిల్**

**డైరెక్టర్ –మెడికల్ ఆంకాలజీ అపోలో క్యాన్సర్ సెంటర్స్,**



హైదరాబాద్, మేజర్ న్యూస్ : నేటి రోజుల్లో, క్యాన్సర్కు ఒకే విధమైన చికిత్స మిగిలిపోలేదు. వైద్య శాస్త్రం వేగంగా అభివృఎద్ధి చెందుతున్న నేపథ్యంలో, క్యాన్సర్ చికిత్స మరింత లక్ష్యసాధితంగా, తక్కువ దుష్పరిణామాలతో, చాలా ప్రభావవంతంగా మారింది. ఇది ప్రెసిషన్ ఆంకాలజీ అనే కొత్త పద్ధతికి దోహదం చేయడం వల్ల సాధ్యమైంది. ఈ విప్లవాత్మక మార్పు కేంద్ర బిందువు గా ఉన్నది అపోలో క్యాన్సర్ సెంటర్, హైదరాబాద్, అక్కడ ప్రతి క్యాన్సర్ రోగికి వారి వ్యాధికి అనుగుణంగా ప్రత్యేకమైన చికిత్సా ప్రణాళిక రూపొందించబడుతుంది. ఒకే రకమైన క్యాన్సర్ ఉన్నా కూడా ప్రతి వ్యక్తిలో అది వేర్వేరు గా ప్రవర్తించవచ్చు, అంటున్నారు డా. నిఖిల్ సురేష్ ఘడియల్పతిల్, డైరెక్టర్, కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్టు, అపోలో క్యాన్సర్ సెంటర్. అధునాతన పరీక్షలతో, ట్యూమర్ యొక్క జన్యుపరమైన నిర్మాణాన్ని గమనించి, వ్యక్తికి అనుగుణంగా ఉత్తమమైన చికిత్సను ఎంపిక చేయగలగడం జరుగుతోంది. క్యాన్సర్ చికిత్సలో ఖచ్చితత్వం ఎందుకు ముఖ్యం?: క్యాన్సర్ ఎంతో క్లిష్టమైనది. ఒకే రకమైన క్యాన్సర్ ఉన్న ఇద్దరు రోగులు, ఒకే చికిత్సకు వేర్వేరుగా స్పందించవచ్చు. ప్రెసిషన్ ఆంకాలజీ జన్యు పరీక్షలు బయోమార్కర్లు ఉపయోగించి, రోగిలో క్యాన్సర్కు కారణమైన ప్రధాన అంశాలను గుర్తిస్తుంది వాటిని నేరుగా లక్ష్యంగా చేసుకుంటుంది. ఈ విధానం చికిత్స ఫలితాలను మెరుగుపరుస్తుంది దుష్ప్రభావాలను తగ్గిస్తుంది. చికిత్స సమయంలో అనంతరం రోగులకు జీవన ప్రమాణం మెరుగవుతుంది. ప్రపంచ స్థాయి నిపుణుల బృఎందం, వ్యక్తిగత శ్రద్ధఅపోలో క్యాన్సర్ సెంటర్ విజయానికి ఒక కీలక అంశం అంటే దీని మల్టీడిసిప్లినరీ ట్యూమర్ బోర్డు. ఈ బృఎందంలో కేవలం ఆంకాలజిస్టులు, రేడియాలజిస్టులు, పాథాలజిస్టులే కాకుండా, యూరో ఆంకాలజిస్టులు, గైనెకాలజికల్ ఆంకాలజిస్టులు, బ్రెస్ట్ క్యాన్సర్ నిపుణులు, ఎముక క్యాన్సర్ సర్జన్లు, జీ ఐ క్యాన్సర్ నిపుణులు మరియు హెడ్, నెక్ క్యాన్సర్ సర్జన్లు ఉంటారు. వారు కలిసి ప్రతి రోగి కేసును సమీక్షించి, ఒక ప్రత్యేక చికిత్సా ప్రణాళిక రూపొందిస్తారు. దీని ద్వారా ఒక్కటైనా వివరాలు మిస్ కావు. అపోలో క్యాన్సర్ సెంటర్ అత్యాధునిక వైద్య సాంకేతికత చికిత్సలతో ముందుండి పోస్తోంది, వీటిలో: ఇమ్యునోథెరపీ కార్ టి సెల్ థెరపీ యాంటీబాడీ-డ్రగ్ కాంజు గేట్లు పిఆర్ ఆర్టి అధిక ఖచ్చితత కలిగిన రోబోటిక్ సర్జరీలు అవయవాన్ని కాపాడే శస్త్రచికిత్సలు, బ్రెస్ట్ కంసర్వేషన్, లింబ్ సాల్వేజ్, స్పింక్టర్-స్పేరింగ్ సర్జరీలు,ఈ చికిత్సలు రోగుల జీవన శైలిని మెరుగు పరచడంలో, త్వరగా సాధారణ జీవితానికి తిరిగి రావడంలో పొడవు కాల దుష్ప్రభావాలను తగ్గించడంలో సహాయపడతాయి .తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో మార్గదర్శకం గావ్యక్తిగత శ్రద్ధ, ప్రపంచ స్థాయి వసతులు, డా. నిఖిల్ ఘడియల్పతిల్ యొక్క నిపుణ్యతతో, అపోలో క్యాన్సర్ సెంటర్, హైదరాబాద్ ఈ ప్రాంతాల్లో క్యాన్సర్ చికిత్సలో ఖచ్చితత్వాన్ని, ప్రభావాన్ని దయను కలిపిన సేవలను అందిస్తోంది. క్యాన్సర్ చికిత్స భవిష్యత్తు ఇప్పుడే ఇక్కడ ఉంది ప్రతి రోజు అది జీవాలను రక్షిస్తోంది.



హనుమాన్ జయంతినీ పురస్కరించుకొని శనివారం ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని,మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లో బజరంగ్ దల్ నాయకుడు గోపాల్ చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హిందూ స్వాభిమాన్ యాత్రలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీ ఎస్ ఎస్ ప్రభాకర్,డివిజన్ అధ్యక్షుడు రామ్ ప్రదీప్, భాజపా నాయకులు బ్రహ్మచారి తదితరులు

# ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ఛలో బస్సు భవన్

## లేబర్ కోడ్ ను రద్దుచేసి 29 చట్టాలను పునరుద్ధరించాలి



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :టీజీ ఎస్ ఆర్ టి సి ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి యు సి రిప్రజెంటేషన్ కమిటీ సమావేశం సయ్యద్ మహమూద్ వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షతన నాగోల్ హైదరాబాద్ లో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ క్రింది తిర్మానాలు ఆమోదించింది. జేఏసీ నాయకత్వం ఆర్టీసీలోని రెండవ జేఏసీ ని మరియు ఎస్ డబ్ల్యూ ఎఫ్ సంఘాలను కలుపుకుని ముందుకు పోయినచో, కార్మిక సమస్యల పరిష్కారికి చిత్త శుద్ధి గల యూనియన్ గా ఎస్ డబ్ల్యూ యు నాయాత్వం సానూకూల నిర్ణయం తీసుకోవాలని తీర్మానం చేయడం జరిగింది. లేబర్ కోడ్ లను రద్దుచేసి 29 చట్టాలను పునరుద్ధరించాలని,కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహారించుకోవాలని జాతీయ కార్మిక సంఘాలు మే 20 న జాతీయ సమ్మెకు పిలుపునిచ్చారు. టీజీఎస్ ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ యు సంపూర్ణ మద్దతు తెలువుతు ఆ సమ్మెలో పాల్గొనాలని తీర్మానించడం జరిగింది. ఆర్టీసీ కార్మికులు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలైన,కార్మికుల పై పెంచుతున్న పనిభారాలు తగ్గించాలి, వేదింపులు,కక్షసాదింపులు ఆపాలి,కనీస సౌకర్యాలు కల్పించాలి,ఎం.వి.యాక్ట్ ను అతిక్రమించిన డ్యూటీలను తగ్గించాలి,అక్రమ సస్పన్షన్లు,అక్రమ ట్రాన్స్ ఫర్స్ ను ఆపాలి, సీనియర్లకు కాకుండ జూనియర్స్ కు ఓడి డ్యూటీలు ఇవ్వరాదు, డ్యూటీ బుకింగ్ విషయంలో అక్రమాలు ఆపాలి, క్షేత్ర స్థాయిలో సర్వే చేసి సరిపడ రన్నింగ్ టైం పెంచాలి, బస్సుల కండీషన్ మెరుగుపర్చాలి,నైట్ అవుట్ సర్వీసుల వద్ద ఏసి రెస్ట్ రూంల సౌకర్యం కల్పించాలి, ట్విట్టర్ లో ప్రతి పిర్యాదు పైన చర్యలు తీసుకోరాదు, గ్యారేజి కార్మికుల సమస్యలు, ప్రొడక్షన్ యూనిట్లలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలి, బస్సు పాస్ సెక్షన్ లో సీనియర్స్ ను కాదని జానియర్స్ ను తీసుకోవడం ఆపాలి సీనియర్స్ కు అవకాశం కల్పిచాలి,డిపో మెనేజర్ ఆఫీస్లో అకౌంట్స్ విభాగంలో పాత విధానం కొనసాగించాలి,తదితర పెండింగ్ సమస్యల పరిష్కారానికి ఏప్రిల్ 29 న ఛలో బస్సుభవన్ కార్యక్రమము చేపట్టాలని తీర్మానించడం జరిగింది. ఆర్టీసిలో రిటైర్ అయిన కార్మికులకు 1 ఏప్రిల్ 2022 నుండి రిటైర్ అయిన వారికి టి.బి.ఇ.ఎల్ డబ్బులు వెంటనే చెల్లించాలి చాల మంది ఈ ఓ ఎఫ్ ఓ డిమాండ్ నోటీస్ వచ్చిన వారు డబ్బులు లేక కట్టులేక ఇబ్బంది పడుతున్నారని, వారికి వెంటనే టి.బి.ఇ.ఎల్ డబ్బులు చెల్లించాలి 2017 ఈ వేతన సవరణకు సంబంధించి రిటైర్ అయిన వారికి ఫిక్షేషన్ చేసి అరియర్స్ లెక్క చేసి అరియర్స్ డబ్బులు చెల్లించాలని ఛలో బస్సు భవన్ కార్యక్రమమునకు తీర్మానించడం జరిగింది. ఆర్టీసీ కార్మికుల పెండింగ్ సమస్యలైన,2021 వేతన సవరణ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగ మాస్టర్ ఫే స్కేల్ ఇవ్వాలి. పే స్కేల్ జాప్యమైనచో 25% ఐ.ఆర్ ప్రకటించాలి అర్టీసీలో వెల్ ఫేర్ కమిటీలను రద్దు చేసీ ట్రేడ్ యూనియన్లను అనుమతించే విధంగా ఆర్టీసీ యాజమాన్యానికి ఆదేశాలు ఇవ్వాలి ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయవలసిన పక్రియను వెంటనే పూర్తి చేయాలి. 2019 సమ్మె కాలంలో అక్రమంగా పెట్టిన పోలీస్ కేసులను ఎత్తి వేయాలి. టిక్కెట్ తీసుకునే భాద్యత ప్రయాణికులదే అమలు చేస్తూ సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలి చనిపోయిన,మెడికల్ అన్ ఫిట్ అయిన వారి కుటుంబ సభ్యులకు రెగ్యలర్ ఉద్యోగాలు ఇవ్వాలి విద్యత్ బస్సుల పథకంలో మార్పులు చేసి ఆర్టీసీలే కొనుగోలు చేసినచో సబ్సిడీ ఆర్టీసీకీ ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి పంపాలి, కేంద్రం పైన వత్తిడి చేయాలి. హైకోర్టు ఆదేశాలను అమలు చేస్తూ ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి. సూపర్ లగ్జరీ బస్సులలో అనుమతించాలి,తెల్ల రేషన్ కార్డులు, రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా పథకం,ఆసరా ఫెన్షన్ల పథకాలను వర్తింపచేయాలి. ఆర్టీసీలో ప్రభుత్వం అనుమతించిన రెగ్యులర్ నియామాకాలు చేపట్టాలి కార్మికుల పైన పనిభారాలు తగ్గించాలి. మహాలక్ష్మి పథకం వలన కండక్టర్లు వారికి తెలియకుండానే చిన్న చిన్న ఆరోపనలకు ఉద్యోగాలు కోల్పోతున్న విషయాలపై మరియు బ్రీత్ ఎనలైజర్ మిషిన్ల లోపాల వలన అసలు త్రాగే అలవాటు లేని వారికి 200 రావడం ఆ తర్వాత పోలీస్ స్టేషన్ లో '0' వచ్చిన కేసులలో కూడ రిమూవల్ చేయడమే కాకుండ 3 అప్పిల్ కూడ ఇవ్వని కేసులను సమీక్షించి న్యాయం చేయాలి తదితర సమస్యల పరిష్కారానికి ఏప్రిల్ 29 నాడు ఛలో బస్సు భవన్ కార్యక్రమము చేపట్టాలని తీర్మానించడం జరిగింది. కార్యక్రమంలో కె.రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి,జి.అబ్రహాం వైస్ చైర్మన్,డి.గోపాల్,ఎస్.సాయిరెడ్డి, రమేష్ అడిషినల్ జనరల్ సెక్రటరీలు,జె.మల్లేష్ ఉప ప్రధాన కార్యదర్శి పాల్గొని తీర్మానించడం జరిగింది.

## మల్కాజిగిరిలో ఘనంగా

# 'హనుమాన్ శోభాయాత్ర'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: హనుమాన్ జయంతి పురస్కరించుకుని మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో శోభాయాత్ర శనివారం ఘనంగా నిర్వహించారు. మల్కాజిగిరి, నేరేడ్ మెట్ , మౌలాలి, ఆనంద్ బాగ్ , గౌతం నగర్ తదితర ప్రాంతాల్లోని ప్రధాన రహదా రిపై హనుమాన్ శోభాయాత్ర కోలాహలంగా జరిగింది. అంతకు ముందు స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ర్యాలీలో స్వామి వారి ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న భజరంగ్ దళ్ కార్యకర్తలు, బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. భారత దేశం సంస్కృఎతీ, సంప్రదాయాలను భావి తరాల వారికి తెలియజేయడానికి ఇలాంటి ఉత్సవాలు, శోభాయాత్రలు ఘనంగా నిర్వ హించాలన్నారు. హనుమాన్ జయంతి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృఎతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకులు మండల రాధాకృఎష్ణ యాదవ్, మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, జై శ్రీరాం కిరణ్, ప్రసన్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## బైసాకి వేడుకల్లో భాగమైన బీజేపీ నేత రామ్మోహన్



అమీర్ పేట,మేజర్ న్యూస్: అమీర్ పేట డివిజన్ లో బైసాకి ఉత్సవం ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. శనివారం జరిగిన ఈ ఉత్సవంలో బీజేపీ నేత రామ్మోహన్ భాగమయ్యారు. వేడుకలకు హాజరైన భక్తులకు నీటిని సరఫరా చేసి వారి సేవలో తరించారు. అదే విధంగా పలు ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలకు హాజరై పూజలను చేశారు. ఈ కార్యక్రమాల్లో శ్రీకాంత్ యాదవ్,చలం,రవి చారి,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ విగ్రహం, దేవాలయ ముఖ ద్వారం ప్రారంభోత్సవం



కొంపల్లి మేజర్ న్యూస్ : హనుమాన్ జయంతిని పురస్కరించుకొని దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్ పల్లిలోని హనుమాన్ దేవాలయంలో నూతనంగా నిర్మించిన 21 అడుగుల హనుమాన్ విగ్రహం, దేవాలయ ముఖ ద్వారం ప్రారంభోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శక్తిని ఎల్లప్పుడూ ధర్మరక్షణకే వినియోగించాలి కానీ స్వప్రయోజనాల కోసం వినియోగించవద్దని, కర్తవ్య నిబద్ధతను చాటిన చిరంజీవి హనుమాన్ అని అన్నారు. అనంతరం ఫైమార్క్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్మించబడిన దేవాలయ ముఖద్వారంను ఆ సంస్థ చైర్మన్ సాంబశివ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ సత్యనారాయణ యాదవ్, మాజీ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, మాజీ సర్పంచ్ బండ నరసింహ, మాజీ కౌన్సిలర్లు భరత్, మైసిగారి వెంకటేష్, అలుగారి సత్యనారాయణ, సగ్గిడి పద్మారావు, శ్రీకాంత్, మైసిగారి శ్రీకాంత్, ఆలయ కమిటీ చైర్మన్ సగ్గిడి శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులు సగ్గిడి నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి మైసిగారి వెంకట్ రావు, సంయుక్త కార్యదర్శి మైసిగారి శ్రీకాంత్, రంగా రావు, నాయకులు ఎల్లుగారి వేణు కుమార్, సగ్గిడి యాదగిరి, రాజేష్, మైసిగారి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి వేడుకల్లో అనిల్ యాదవ్



ఎర్రగడ్డ..మేజర్న్యూస్.. హనుమాన్ జయంతి దినోత్సవంలో భాగంగా డివిజన్ పరిధిలోని ప్రేంనగర్లో గల దేవాలయంలో రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్ కుమార్ యాదవ్ శనివారం ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఎర్రగడ్డ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆయనను శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేతలు మోసిన్ ఖురేషి , ఎర్రకృష్ణ కుమార్, నర్సింగ్ రావు, మహమ్మద్ సర్దార్, ఆకాష్ , ఖాజా పాష , గణేష్ యాదవ్, జాహంగీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మొలక బాలల మాసపత్రిక ను ఆవిష్కరించిన ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :సీనియర్ జర్నలిస్టు వేదాంత సూరి ఆధ్వర్యంలో బాలల కోసం మాసపత్రిక మొలక గత పది సంవత్సరాల నుండి నడువుతున్న సందర్భంగా ఏప్రిల్ మాస మొలక పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ బాలల కోసం ఇలాంటి పుస్తకాలు నడపడం అభినందనీయమన్నారు వేదాంత సూరి సీనియర్ జర్నలిస్టు మా పత్రికలో పని చేశారు నేను బాల్యంలో ఉన్నప్పుడు పావలా అర్ధరూపాయి పెట్టి చందమామ

బాలమిత్ర అనేటువంటి పుస్తకాలు పోస్టులో తెప్పించుకొని చదువుకునేవాళ్లం మొలక ను క్షేత్రస్థాయికి తీసుకెళ్లి అభివృఎద్ధి లోనికి తీసుకొని రావాలని పత్రికకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నెస్ యూనియన్ అధ్యక్షులు విరహత్ అల్లి మాట్లాడుతూ 11 సంవత్సరాల నుండి మొలక పిల్లల కోసం రావడం హర్షించదగ్గ



విషయమన్నారు .ఈ కార్యక్రమంలో మొలక ముఖచిత్రానికి బాల ప్రతినిధిగా ఇంటర్వ్యూ చేసిన చిరంజీవి ఆశ్రీతను సన్మానించి మెమొంటోతో అభినందించారు ఈ కార్యక్రమంలో స్టేట్ జనరల్ సెక్రెటరీ రాం నారాయణ రాష్ట్ర నాయకులు వెంకటరెడ్డి నరేందర్ రెడ్డి,తెలంగాణ వర్కింగ్ ఎన్ఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి తోపాటు సీనియర్ జర్నలిస్టులు వికారాబాద్ జిల్లా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ చారి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జనార్ధన్ ప్రిన్సిపల్ రమణమ్మ మొలక ప్రత్యేక ప్రతినిధి వెంకట్ . పెద్దెముల్ మండల మాజీ వైస్ ఎంపీపీ మధులత శ్రీనివాస్ చారిపేరెంట్స్ పాల్గొన్నారు

# రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యం : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపూ,జై భీమ్,జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాదయాత్ర జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి డివిజన్లకు కాలినడకతో ప్రజల మధ్యకు వెళ్లి మన దేశం గొప్పతనం మన రాజ్యాంగం గొప్పతనం తెలుపుతూ ప్రజలలో చైతన్యం కలిగిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. దీనిలో భాగంగా నిజాంపేట్ 27,28,29,30వ డివిజన్లలో పాదయాత్ర కార్యక్రమం చేస్తూ ప్రజల మధ్యకు వెళ్లడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగం గొప్పతనం తెలుపుతూ ప్రజలలో చైతన్యం కలిగిస్తున్న జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ అనే ఈ కార్యక్రమానికి మాతోపాటు మీరందరూ పాల్గొని మీ వంతు బాధ్యతను మీరు నిర్వహిస్తున్నందుకు ఎంతో గర్వపడుతున్నామని అన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ మీకు మేమున్నాం అనే హామీని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడియాల ఇందిరా, జ్యోతి, సీనియర్ నాయకులు కొలన్ జీవన్ రెడ్డి, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి ఏలూరు సత్య (నాని), లింగాల గంగాధర్, కృష్ణమరాజు, మామిళ్ళపల్లి శ్రీనివాస్, పంగా శ్రీనివాసరావు, వరగాని వాసు, అంజాద్, మల్లికార్జున్, లడ్డు, సాయిరాజ్, శ్రీనివాస్ గౌడ్, ఆలేటి శ్రీనివాస్, హర్యానాయక్, శ్రీశైలం యాదవ్, నారాయణరెడ్డి, జగ్గా మధుసూదన్ రెడ్డి, గూడూరు మురళి, రఫత్, కోటేశ్వరి, శ్రీనివాస్ రాజు (మీసాల రాజు), ప్రభాకర్ రెడ్డి, సత్తిరెడ్డి, నరసింహారెడ్డి, హరిబాబు, సురేందర్, రఘు, ప్రేమ్ కుమార్, సురేష్ యాదవ్, పితాని శ్రీనివాసరావు, బాలకృష్ణ, లక్ష్మణ్, నర్సింగ్, గిరీష్, సురేష్, మహిపాల్, అల్లాడి మహేష్, దినేష్, గౌస్, కిషోర్, గోపాల్, రామానాయుడు, కృష్ణ,క్రాంతి, తులసీదాస్, లోకనాథం, సురేందర్, సుబ్బు, ఆంజనేయ వర్మ, రమేష్, సత్యనారాయణ రెడ్డి, యాదయ్య, గోలి శ్రీను, సరిత రెడ్డి, మార్తమ్మ, నగీన, ధనలక్ష్మి, రమా, ఎం సత్యవతి, ఎన్ సత్యవతి, స్వరూప, శ్రీదేవి, యశోద, గిరిజ కుమారి, లక్ష్మమ్మ, కరుణ, సునీత, లక్ష్మి, నవ్య, లక్ష్మి, కాళీమా, విజయలక్ష్మి,రమేష్, సుబ్బిరామిరెడ్డి, ఫిలిప్స్, కుమార్,జి కృష్ణ,రాజు యాదవ్, వుల్లయ్య, యాదయ్య మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# చీరలు కొట్టేస్తున్న ముఠాను అరెస్ట్ చేసిన పోలీసులు



మియాపూర్,మేజర్ న్యూస్ : భారీ షాపింగ్ చేస్తామని బిల్డప్ ఇస్తూ ఖరీదైన చీరలను ఎత్తుకెళ్తున్న ఓ దొంగల ముఠా ఆట కట్టించారు మియాపూర్ పోలీసులు. ఓ వస్త్ర దుకాణంలో ఖరీదైన చీరను ఎత్తుకెళ్లారని ఓ షాపు యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు.. సీసీ కెమెరాల సాయంతో నిందితులను గుర్తించి, వారిని అరెస్టు చేశారు. మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని కృష్ణా జిల్లాకు చెందిన వెంకటేశ్వరరావు, సుభాషిణి, యశోద, తిరుపతమ్మ, రమణ, వెంకటేశ్వరమ్మ, వెంకటేశ్వర్లు సహా పలువురు కలిసి ఒక ముఠాగా ఏర్పడి బట్టల దుకాణాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ నెల 3వ తేదీన మియాపూర్లోని ఎంఏ నగర్లోని ఓ వస్త్ర దుకాణంలోకి బట్టలు కొనే సాకుతో ఈ బృందం లోపలికి వెళ్లింది. ఈ సందర్భంగా దుకాణదారుడిని మాయమాటల్లో పెట్టి వారు ఖరీదైన చీరను కొట్టేసి, అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆ బృందం వెళ్లిపోయిన తర్వాత చీర లేదని గ్రహించిన దుకాణదారుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దుకాణదారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో దొంగల ముఠాను పట్టుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్కు తరలించారు. ఈ ముఠా మియాపూర్తో పాటు మధురా నగర్, సరూర్ నగర్, కూకట్పల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు దుకాణాల్లో కూడా ఖరీదైన చీరలను దొంగలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ దొంగల ముఠాను పట్టుకున్న సీఐ క్రాంతి, డీఐ రమేశ్ నాయుడు, ఇతర సిబ్బందిని ఏసీపీ శ్రీనివాస్ అభినందించారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయండి

## భారీ సంఖ్యలో విద్యార్థులు తరలి రావాలని రవీందర్ యాదవ్ పిలుపు



చందానగర్,మేజర్ న్యూస్ : భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని భారాస సీనియర్ లీడర్, శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు. పెద్ద సంఖ్యలో శేరిలింగంపల్లి నుంచి తరలి రావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో శేరిలింగంపల్లికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. శనివారం తన కార్యాలయంలో బీఆర్ఎస్వీ శేరిలింగంపల్లి నియోజవర్గంకు సంబంధించి విద్యార్థులు రూపొందించిన పోస్టర్ ను వారితో కలిసి రవీందర్ యాదవ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు కొండంత అండ గులాబీ జెండా అని తెలిపారు. ఈ నెల 27న వరంగల్ లోని ఎల్కతుర్తి వద్ద పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు విద్యార్థులు కూడా భారీ సంఖ్యలో తరలి రావాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో విద్యార్థులు ప్రధాన పాత్ర పోషించారన్నారు. భారాస అధినేత కేసీఆర్ చేపట్టిన నిరాహారా దీక్ష స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమిస్తే పోరాటం మరో స్థాయికి చేరుకుందన్నారు. నాడు ఇద్దరు ఎంపీలతో కేసీఆర్ తెలంగాణ సాధించుకు వచ్చారని కొనియాడారు. కొత్తగా ఏర్పాటు అయిన తెలంగాణ ఆగం కాకుండా కేసీఆర్ నిరంతరం శ్రమించారని చెప్పారు. తెలంగాణను అభివృద్ధి చేసిన చరిత్ర కేసీఆర్ దేనని, దాన్ని పాడు చేసే ఆలోచనతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రజతోత్సవ సభను శేరిలింగంపల్లిలోని ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున తరలి రావాలని ప్రత్యేకంగా కోరారు. ఈ కార్యక్రమంలో రవీందర్ యాదవ్ తో బి ఆర్ ఎస్ యువజన నాయకులు గణేష్ రెడ్డి విద్యార్థి నాయకులు రాజు యాములవలస, మియాపూర్ రాజు, ముజీబ్ ,కోటి, రమణ ,రోహిత్, జస్వంత్ ,తాతాజీ, భార్గవ్ పాటుగా పలువురు బీఆర్ఎస్వీ విద్యార్థులు పాల్గొన్నారు.

# చందానగర్ సీఐ సుంకరి విజయ్‌కి రవీందర్ యాదవ్ శుభాకాంక్షలు



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సుంకరి విజయ్ ను శనివారం భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. చందానగర్ ప్రాంతం కీలకమైనదని, వ్యాపారస్తులతో పాటు సామాన్య ప్రజలు నివసిస్తున్నారని వెల్లడించారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తమ కర్తవ్యాన్ని కొనసాగించాలని వెల్లడించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సీఐ సుంకరి విజయ్ కు ఎప్పుడు తాము అండగా ఉంటామని రవీందర్ యాదవ్ తెలిపారు.

# సిఎంఆర్ జ్యువెలరీ వెబ్ సైట్ క్యారెట్ కాయిన్ ప్రారంభం



అమీర్ పేట,మేజర్ న్యూస్:ఎన్నో సంవత్సరాలుగా సాంప్రదాయమైనా,ఆధునిక పద్ధతిలో నాణ్యమైన,నమ్మకం తో కూడిన బంగారు ఆభరణాలను తయారుచేస్తూ ప్రజల ఆధారాభిమానాలతో విశేష సేవాలందిస్తున్న సి.ఎం.ఆర్ లెగసీ వారు ఇప్పుడు నూతనంగా సిఎంఆర్ జ్యువెలరీ వెబ్ సైట్ క్యారెట్ కాయిన్ ను ప్రముఖ సింగర్ సునీత, యాంకర్ సుమ గారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఎండి అల్లాకా సత్యనారాయణ,మేనేజింగ్ డైరెక్టర్స్ సునీతా కుమారి అల్లాకా,అల్లాకా గనేశ్వర్,అల్లాకా రోహన్ పాల్గొన్నారు.వెబ్ సైట్ లో 10,000 కంటే ఎక్కువ డిజైన్స్ తో కూడిన సంప్రదాయ అధునాతన ఆభరణాలు అందుబాటులో ఉంటాయని,ముఖ్యంగా ఆభరణాలను అభిమానించే అమెరికా,లండన్,ఆస్ట్రేలియా ఇంకా ప్రపంచ దేశాలలో ఉండే ఎన్ ఆర్ ఐ కస్టమర్ ల కోసం ఈ వెబ్ సైట్ ను అందుబాటులో కి తీసుకొచ్చినట్టు చెప్పారు..ఇక పై నాణ్యమైన నమ్మకమైన బంగారు ఆభరణాలను ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆన్ లైన్ లో షాపింగ్ చెయ్యొచ్చన్నారు. ఈ ఆవిష్కరణలో సింగర్ సునీత,యాంకర్ సుమ గారు క్యారెట్ కాయిన్‌ని పరిచయం చేశారు.

# అధికారులతో కలిసి వరదనీటి కాలువ పనులను పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని హై టెన్షన్ లైన్ లోని హెచ్డిఎఫ్సి బ్యాంక్ నుండి సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీ వరకు నూతనంగా నిర్మాణం చేపట్టబోయే వరద నీటి కాలువ నిర్మాణ పనులు చేపట్టే పరిసర ప్రాంతాలను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ రానున్న వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో పరిసర ప్రాంత కాలనీలు ముంపుకు గురి కాకుండా వరదనీటి కాలువ పనులను చేపట్టడం జరుగుతుందని, త్వరలోనే వరద నీటి కాలువ పనులను చేపట్టి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు కార్పొరేటర్ శ్రీకాంత్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏఈ సంతోష్, వర్క్ ఇన్స్పెక్టర్లు నవీన్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్‌లో అవిరా డైమండ్ ఎక్స్‌క్లూజివ్ బుటిక్ స్టోర్ ప్రారంభం




మాదాపూర్,మేజర్ న్యూస్ : భారతదేశవు అత్యుత్తమ ల్యాబ్ లో ఉత్పత్తి చేసిన డైమండ్ జ్యువెలరీ బ్రాండ్ అయిన అవిరా డైమండ్స్, హైదరాబాద్లో తన మొదటి ఎక్స్క్లూజివ్ బుటిక్ స్టోర్ ను దుర్గం చెరువు మెట్రో స్టేషన్ సమీపంలో మాధాపూర్లో ప్రారంభించింది. సంస్థ వ్యవస్థాపకులు మేనేజింగ్ డైరెక్టర్ సురేష్ జైన్ మాట్లాడుతూ ప్రకృతి పట్ల బాధ్యతతో కూడిన డైమండ్ల భావన గాఢంగా ఆకట్టుకుంది. దీని ద్వారా పరిశ్రమలో పెద్ద మార్పు తీసుకురాగలమని తెలుసుకున్నాం. హైదరాబాద్లో మా తొలి స్టోర్తో, నగల వైభవానికి ప్రసిద్ధిగాంచిన ఈ నగరానికి అవిరా యొక్క ప్రత్యేకతను అందించడంలో గర్వంగా ఉందని అన్నారు. చెన్నై, బెంగళూరు, పుదుచ్చేరి దుబాయ్లలో విజయవంతమైన తర్వాత ఇది సంస్థ యొక్క ఎనిమిదవ స్టోర్. ఇప్పుడు, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో మరిన్ని 10 స్టోర్లతో తన విస్తరణను కొనసాగించేందుకు అవిరా సిద్ధమవుతోందని తెలిపారు.

## మహిళల ఆరోగ్య సంరక్షణలో అత్యాధునిక రోబోటిక్ సాంకేతికత కీలక పాత్ర: డాక్టర్ మంజుల అనగాని




హైదరాబాద్,మేజర్ న్యూస్ : మహిళల ఆరోగ్య సంరక్షణలో అత్యాధునిక రోబోటిక్ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. భారతదేశానికి గర్వకారణంగా, పద్మశ్రీ అవార్డు పొందిన డాక్టర్ మంజుల అనగాని, క్లినికల్ డైరెక్టర్, రోబోటిక్ గైనకాలజిస్ట్ హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్, కేర్ వత్సల్య, ఉమెన్ అండ్ చైల్డ్ ఇన్స్టిట్యూట్, కేర్ హాస్పిటల్స్, బంజారాహిల్స్ లో హ్యూగో ఆర్ఏఎస్ సిస్టమ్ ఉపయోగించి ఇరవై విజయవంతమైన శస్త్రచికిత్సలు చేశారు. ఇది మహిళల ఆరోగ్య సంరక్షణ శస్త్రచికిత్సలో ఒక పెద్ద మార్పు.ఈ విధానం ముఖ్యంగా తీవ్రమైన ఎండోమెట్రియోసిస్, ఫైబ్రాయిడ్స్ మరియు కాన్సర్ వంటి క్లిష్ట పరిస్థితుల్లో చాలా ఉపయోగకరంగా ఉంది. హ్యూగో ఆర్ఏఎస్ సిస్టమ్ ద్వారా శస్త్రచికిత్సలు అధిక స్పష్టతతో, తక్కువ రక్త నష్టంతో రోగికి తక్కువ నొప్పి కలిగే విధంగా చేయవచ్చు.అనంతరం డాక్టర్ మంజుల అనగాని మాట్లాడుతూ, స్త్రీరోగ శస్త్రచికిత్స భవిష్యత్తు సాంకేతికత ఆధారంగా ఉంటుంది. మెడ్ట్రానిక్ కంపెనీ తయారు చేసిన హ్యూగో ఆర్ఏఎస్ సిస్టమ్ సహాయంతో సంక్లిష్ట శస్త్రచికిత్సలు సులభంగా, ఖచ్చితంగా చేయడం సాధ్యమవుతోంది. ఇది రోగులకు తక్కువ నొప్పి, వేగంగా కోలుకునే అవకాశం కల్పిస్తుంది. ఇది ఆధునిక వైద్యానికి సూచించే దిశ, అన్నారు.కేర్ హాస్పిటల్స్, బంజారాహిల్స్ జోన్ సీఓఓ బిజు నాయర్, మాట్లాడుతూ, రోబోటిక్ శస్త్రచికిత్సలను వినియోగించడం మేము తీసుకుంటున్న ఆధునిక దిశలో ఉన్న ప్రగతి. డాక్టర్ అనగాని లాంటి నిపుణుల నేతృత్వంలో మేము రోగ ఫలితాలను మెరుగుపరుస్తూ, శస్త్రచికిత్స రంగ భవిష్యత్తును మారుస్తున్నాం, అన్నారు.

## ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా రమావత్ సక్రు నాయక్



హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా రెండో మహాసభ సిపిఐ కార్యాలయం ఏఆర్ దేవరాజ్ భవన్ రాజేందర్ నగర్ లో శనివారం జరిగిన మహాసభలో ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా రమావత్ సక్రు నాయక్ మహా సభలో ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సక్రు నాయక్ మాట్లాడుతూ జిల్లాలో అనేక మంది మున్సిపల్ కార్మికులు పనిచేస్తున్నారని, వారి సమస్యల పైన నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాడుతానన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే రామస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి, జిల్లా సమితి సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# జేఎమ్ఆర్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం






హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి విజయవాడ హైవే అబ్దుల్లాపూర్ మెట్టు దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన జే ఎమ్ ఆర్ మెట్టు ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సూర్యపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్, ఆలేరు మాజీ శాసనసభ్యులు భిక్షమయ్య గౌడ్, ఎల్.బి.నగర్ నియోజకవర్గ ముఖ్య నాయకులు హాజరయ్యారు.

# ప్రభుత్వాన్ని పెట్టుబడిదారులు నడిపిస్తున్నారు

**- డబ్బులతో ప్రజాస్వామ్యాన్ని కొనలేము - ప్రజలే అవినీతిని అరికట్టాలి - అవేర్ సంస్థ సేవలు అభినందనీయం...మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**




మహేశ్వరం, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12):ప్రభుత్వాలను పెట్టుబడుదారులు కార్పొరేట్ శక్తులు నడిపిస్తున్నాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మహేశ్వరం మండలంలోని మొహబ్బత్ నగర్ గ్రామ రెవెన్యూ పరిధిలో అవేర్ లో నిర్వహించిన అవినీతి - న్యాయస్థానం జరిగిన సెమినార్ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు చేసిన తప్పులను ప్రస్తుత పాలకులు కూడా చేస్తున్నారన్నారు. డబ్బులతో ప్రజాస్వామ్యాన్ని కొనలేమన్నారు. వ్యాపారం లాగా ప్రభుత్వాన్ని డబ్బులు పెట్టి పదవులు కొనుకుంటున్నారన్నారు.తెలంగాణలో జరిగే అన్యాయాన్ని యువత అడ్డుకోవాలన్నారు.ఎమ్మెల్యేగా పోటీ చేయాలంటే 20 - 25 కోట్లు రూపాయలు ఖర్చు చేస్తే ఎమ్మెల్యేలుగా చైతన్యవంతమైన తెలంగాణ గడ్డలో డబ్బులు డబ్బులు పెట్టే దౌర్భాగ్య పరిస్థితి ఉందన్నారు.సమాజంలో జరిగే తప్పుడు పనులు,అవినీతి, అన్యాయాలను,దోపిడీని విద్యార్థులు ఖండిం చాల న్నారు. అవినీతిని అరికట్టాలంటే యువతరం చేతుల్లోనే ఉందా ఉందన్నారు. అవేర్ సంస్థ గత 50 సంవత్సరాల నుంచి పేద ప్రజలకు విద్య, వైద్యంను అందిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. అనం తరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ... ప్రస్తుతం న్యాయస్థానాలలో అవినీతి పెరిగి పోయిందన్నారు. భారత సామాజిక వ్యవస్థలోనే అవినీతికి మూలం ఉందన్నారు.అవినీతిపై చట్టాలు ఎన్ని చేసినా ఆచరణలో మార్పు రాలేదన్నారు.ఈ కార్యక్రమంలో అవేర్ సంస్థ చైర్మన్ మాధవన్, న్యాయని పుణులు క్రాంతి కిరణ్, ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు, బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడారి జంగయ్య యాదవ్, అవేర్ సంస్థ ప్రతినిధులు రాజ్యవర్ధన్ రెడ్డి, వరుణ్, వెంకన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 14 మద్యం దుకాణాలు బంద్ చేయాలి - పెరుమాండ్ల రమేష్



యాచారం, మేజర్ న్యూస్ (12 ఏప్రిల్ ): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 మద్యం షాపులు బంద్ చేయాలనీ మాల మహానాడు మండల ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల రమేష్ కోరారు. శనివారం యాచారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం నిర్వహించిన పెరుమాండ్ల రమేష్, ఈ సందర్భంగా మాట్లాడుతూ...భారత దేశ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించి పోరాడిన మహనీయుల జయంతి వేడుకలకు మద్యం షాపులు బంద్ చేసి వారు చేసిన ఘనత, వారి బాటలో నడవల్సిన తీరు ఎంతో మందికి ఆదర్శంగా తెలుపుతామని, వారి ఆశయాల సాధనలో ముందు ఉంటామని తెలిపారు. అలాంటి మహనీయుల్లో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, దేశ రాజకీయ, సామాజిక సమగ్రత కోసం తన జీవితాన్ని అంకితం చేసి, ప్రపంచంలోనే అతి గొప్ప రాజ్యాంగాన్ని భారత దేశనికి అందించి ప్రపంచ మన్ననలు పొందిన డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 న మద్యం షాపులు బంద్ చేయాలని, వారికి గొప్ప నివాళులు అర్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

## బాదిత కుటంబాన్ని పరమార్శించిన డోకూరి



తలకొండపల్లి, మేజర్న్యూస్ (ఏప్రిల్ 12) : మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన పల్లపు రాములు గత కొవత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శనివారం మృతి చెందడం జరిగింది. రాములు మృతి విషయం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకుర్ ప్రభాకర్ రెడ్డి బాదిత కుటుంబాన్ని పరమార్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు బాదిత కుటుంబానికి తన వంతు సహకారంగా 3వేల రూపాయలు ఆర్థిక సాయం కాంగ్రెస్ సీనియర్ నాయకులు రేణురెడ్డి ద్వార అందజేశారు. ఈ కార్యక్రమంలో గాదే రేణు రెడ్డి, మట్ట అంజయ్య, ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షుడు ఏదుల శంకర్, వడ్డే విజయ్, వడ్డే పాండు, తదితరులు పాల్గొన్నారు.

## భీం దీక్ష ముగింపు సభకు ప్రజలంతా తరలిరావాలి

**– మాడ్గుల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి**



మాడ్గుల, మేజర్న్యూస్ (ఏప్రిల్ 12): తలకొండపల్లి క్రాస్ రోడ్ లో ఆదివారం భీం దీక్ష ముగింపు సభను స్వేరోస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మాడ్గుల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి తెలిపారు. సాయంత్రం 6గంటలకు ప్రారంభమై అర్ధ రాత్రి 12గంటల వరకు నిర్వ హించే ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, పార్టీలకతీతంగా నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈమేరకు శనివారం ఏమిరెడ్డి మేజర్న్యూస్‌తో మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దాగివున్న సృజనాత్మకమైన శక్తికి అడుగడుగునా అడ్డుపడే మనిషిలోని భయాన్ని దహనం చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్ధేశ్యమని తెలిపారు. భీం దీక్ష ముగింపు సభ అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని ఏమిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, నాయకులు, కార్యకర్తలంతా తరలివచ్చి విజయవంతం చేయాలని ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి కోరారు.